7.1.1994 శుక్రవారం, 12 పేజీలు, సంపుటి: 65, సంచిక: 1, విడిప్రతి: రు. 2.00 లు

Regd. No. HNL 18

జమీన్ రైతు

వ్యవస్థాపకులు: నెల్లూరు శ్రీరామమూర్తి, సంపాదకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు

నెల్లూరు జన సముద్రమయ్యేట్లుంది!

ప్పుడూ చూడలేదు, ఇక చూడబోము!

తెలుగుదేశం మహిళా సదస్సు ... బ్రహ్మాండంగా జరుగు... ఎంత బ్రహ్మాండం అంటే, ... మునుపెప్పుడూ మనం ... ఘనంగా ... ంలో టిడి పార్టీ ఇంత పెద్ద ... సభలు, సమావేశాలు ... చేయడమంటే కష్టమే ... హైసలుండవు; ... వచ్చే ... రదు; చేతికంది వచ్చే ... కన్పించరు; అధికారులూ

> **సదస్సు**
>
> ... హయంత్రం 4 గంటలకు
>
> ప్రారంభమవుతుంది;
>
> అరవాళ్లకు
>
> ... ద్దంది లేకుండా చీకటి
>
> పడడానికి ముందే
>
> గంటలకు పూర్తవుతుంది!

...లేదు; ప్రభుత్వ యంత్రాంగం ...ట్టినట్లు వుంటుంది. అయితే ...పాత్ర అధికారంలోకి ...న్న పార్టీ అనే ముద్ర పడడం ...లుగుదేశం అంతటి సమస్యను ...వడం లేదు. నిధుల సంగతి ... కాని, నిర్వహణలో లోటు ...కన్పించడం లేదు.

...పేరుకు మహిళా సదస్సు అనే ...పేత్రసమంతా మగనాయకులదే! ... కూడా సదస్సు ఏర్పాట్లలో ... చేయడం కన్పించడం లేదు. ... మాత్రం ఏమి చేస్తారు? ... వెతికినా, దుర్బిణీ వేసి ... ద్ద మీద లెక్క ... మంది మహిళా ... లేరు. డాక్టర్ ... ంటి వారు ... బయటలో వున్నారంతే. ...న్నప్పుడు తెలుగు మహిళా

నాయకురాళ్లుండి వారు కాని, అవి అటు పోగానే వారిని పెట్టె బేడా సర్దుకొని వెళ్లిపోయారు. పదవుల్లో వున్నప్పుడూ వారు పతివాటు పడతులే కదా! మహిళా రిజర్వేషన్ పుణ్యమా అని వారిని అవారు సింగారించి కుర్చీల్లో కూర్చోబెట్టారు; టి.డి.పి. సమావేశాల్లో కూడా మల్లెపూల దండలు కట్టుకుంటూ కాలక్షేపం చేసేవారు పాపం. ఏమీ తోచక!

> మహిళా
> సదస్సు
> నభూతో
> నభవిష్యతి!

ఉద్దేశ్యంతో దాన్ని విప్పి భద్రంగా దాచిపెట్టారట. 40 అడుగుల పొడుగు, 25 అడుగుల వెడల్పు, 9 అడుగుల ఎత్తు, 9 టన్నుల బరువు కల్గిన విశాలమైన వేదిక అది. ఒకేసారి వందమంది నిలబడినా కదలదు, మెదలదు. మొదటి అంతస్తంత ఎత్తువుంది కాబట్టి, ఎంత దూరంలో వుండే వారికైనా స్టేజి పై వుండే వారు స్పష్టంగా కన్పడతారు. వేదికకు

రెండు వైపులా మెట్లుంటాయి. మూడు ప్రక్కలా పూలతో తెరలు కడతారు. ఇందుకోసం బెంగుళూరు నుంచి పూలు తెప్పిస్తున్నారు. ఆరు రకాల పూల్ని ఇందుకోసం ఎంపిక చేశారట.

సదస్సులో పోసే ఆకర్షణ - విద్యుద్దీపాలంకరణ! సంపన్నుల ఇండ్ల పెళ్లి కళ్యాణ మండపాన్ని అలంకరించినట్లు అలంకరించ బోతున్నారు. 16 ఎకరాల సువిశాల స్టేడియం ప్రాంగణమంతా

> **ప్రదర్శన**
>
> ఒంటిగంటకు
>
> నర్తకి సెంటర్ నుంచి
>
> మొదలౌతుంది; ఆత్మకూరు
>
> బస్టాండు, గాంధీబొమ్మ,
>
> విఆర్‌సిల మీదుగా
>
> ఎసి స్టేడియం చేరుతుంది.

పట్టపగలుగా మారేటట్లు చేయడానికి వెయ్యి ఓల్టుల ఫ్లడ్ ల్యాంపులు 125; 500 ఓల్టుల ఫ్యాన్ ల్యాంప్స్ మరొక 125 వాడుతున్నారు. స్టేడియం చుట్టూ ఎన్టీఆర్, లక్ష్మీపార్వతిల కటౌట్లు, పార్టీ గుర్తులు రంగు రంగుల విద్యుద్దీపాలతో ఏర్పాటు చేస్తున్నారు. 110 అడుగుల ఎత్తున కరెంట్ దీపాలతో శంఖం పూరే కృష్ణుడి వేషంలో ఎన్టీఆర్ కటౌట్ నెలకొల్పుతున్నారు.

ఆ ఒక్క రాత్రి ఆ స్టేడియంలో కాలబోయే విద్యుత్‌తో సగం నెల్లూరులో దీపాలు వెలిగించ వచ్చు. ఎపిఎస్ఇబి స్పెషల్‌గా తాత్కాలికంగా ఒక 100 కెవిఎ ట్రాన్స్‌ఫార్మరను ఏర్పాటు చేస్తున్నారు; తక్కిన - కరెంట్ కోసం బారుగ జనరేటర్లు తెప్పిస్తున్నారు.

కొరవ 12 పేజీలో

ఎసి స్టేడియంలో ముస్తాబౌతున్న మహిళా సదస్సు వేదిక. జనం ధిష్టలు చెల్లులు పొందడానికి రెడీ అవుతున్న మైకుల దాసి

మహిళలు మాత్రం ఎక్కడా లేరు!

అటువంటి తెలుగు మహిళలను సభ ఏర్పాటు చేయడం లేదని అడిగే వారెవరైనా వుంటే, వారిని మూర్ఖుల క్రింద జమ కట్టాలి!

సదస్సు నిర్వహణా బరువులో జిల్లా అధ్యక్షుడు శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన రెడ్డి ఒక్కరిదే ఒక సగం; మిగిలిన సగంలో శ్రీ దేగా నారసింహా రెడ్డి, రమేష్ రెడ్డిలు చెరి సగం భరిస్తున్నారు. చంద్రమోహన రెడ్డికిది నిజంగా సువర్ణావకాశం. ఏడాది క్రితం వాళ్ళ వద్దంటే వాళ్ళ వద్దని తుపాకి ఇద్దానికి కాకుల్లా నాయకులందరూ వయోత్సుకొని పారిపోతుంటే, జిల్లా అధ్యక్ష పదవి

అనబడే ముళ్ల కిరీటాన్ని తననెత్తిన పెట్టుకోవడం చంద్రమోహన రెడ్డికి బాగానే లాభించింది. ఇప్పుడది స్వర్ణమకుటంగా కన్పిస్తోంది. లక్షకు పై బడిన జనం సమక్షంలో అన్నగారి సరసన నిలబడే అవకాశం దొరికింది. అందుకు తగినట్లే ఒళ్లు విరుచుకొని పనిచేస్తున్నారు చంద్రమోహన రెడ్డి. అన్ని ఏర్పాట్లకూ ఆయన సమన్వయ కర్త అట. దేగా నారసింహా రెడ్డి గారు స్టేడియంలో పనులు చూస్తున్నారు. స్వంత కాంట్రాక్టు పనుల దగ్గరైనా అంత ఓపిగ్గా నిలబడి వుంటారో లేదో తెలియదు గాని, స్టేజి దగ్గర మాత్రం కాళ్లకు చెప్పులు కూడా లేకుండా వాడివలె అతుక్కు పోయి వున్నారు. కటౌట్ల ద్వారాల అలంకరణా డ్యూటీ రమేష్ రెడ్డిది - అది ఆయనకు ప్రతిష్ఠాత్మకమైన కార్యక్రమం. కటౌట్ల రూపకల్పనలో మరీ రెచ్చిపోయి పనిచేస్తున్నారు.

సదస్సు ఏర్పాట్ల వర్ణించాలంటే చాలా ఓపిక కావాలి. స్టేజి హైదరాబాదు నుంచి దిగుమతైంది. దీనికి పదేళ్ల చరిత్ర వుందట. 1983 లో విజయవాడలో జరిగిన తొలి మహానాడు కోసం దీన్ని తయారు చేశారట. తరువాతందరికీ

భాగాలుగా గండిపేట నుంచి లారీల్లో దిగిన ఈ వేదికను పునర్నిర్మించడానికి 20 మంది అనుభవజ్ఞులైన పనివాళ్లు నాలుగు రోజుల నుంచి రాత్రింబవళ్లు పనిచేస్తున్నారు - రేపు సాయంత్రానికి అది రెడీ.

స్టేజి మీద వీడియో కెమెరాలు, 35 ఎం.ఎం. సినిమా షూటింగుకు స్పెషల్ స్టాండ్లున్నాయి. స్టేజి మీద చీకటి నీడ పడకుండా దేదీప్యమానంగా కన్పించేట్లు చేసే లైట్లున్నాయి. కెమెరా మెన్లు, ఫోటోగ్రాఫర్లు ఇవానికి అడ్డం నిలబడకుండా తమ పని చేసుకోవచ్చు. స్టేజి పైకి ఎక్కడానికి, దిగడానికి

> అర్చీలతో నింపేస్తున్నారు; రోడ్డును ...కాసేనం చేస్తున్నారు!
>
> ఆ ఒక్కరాత్రి కాలే కరెంట్‌తో సగం నెల్లూరులో దీపాలు వెలిగించవచ్చు
>
> నగరమంతా మైకులు పెట్టడంతో చెవుల తుప్పు వదలిపోతుంది!

> ★ దేగా, చంద్రమోహన్, రమేష్‌రెడ్డిల త్రయానిదే కార్యభారమంతా!
>
> ★ అన్ని లక్షలు నిధులు ఎక్కడి నుంచి వస్తున్నాయో చెప్పే వారెవరూ లేరు!
>
> ★ లక్షకు పై బడి జనం వస్తారని అంచనా!

ముఖ్యమంత్రి ముందుచూపుతో జాగ్రత్త పడ్డారు!

మండలాల జోలికి వెళ్తే కమండలమే!

రాష్ట్రంలో మండల వ్యవస్థను యథాతథంగా కొనసాగించాలని ముఖ్యమంత్రి కె. కోట్ల విజయభాస్కర రెడ్డి నిర్ణయించి కాంగ్రెస్ పార్టీని పెద్ద ప్రమాదం నుంచి కాపాడారు. పంచాయితీ రాజ్ వ్యవస్థలో మార్పుల కోసం నియమించిన మంత్రి వర్గ ఉపసంఘం మండలాలను రద్దు చేసి వాటి స్థానంలో పూర్వపు సమితుల్ని పెట్టాలని సిఫార్సు చేసింది. అయితే మరో పదావలో ఎన్నికలు జరిగే దగ్గర్లో వున్నందున వల్ల మండలాల

మీద వ్యతిరేకిస్తోంది. "మండలాలు రాజకీయ కమండలాలు" అంటూ కాంగ్రెస్ నాయకులు అప్పట్లో దెప్పి పొడిచారు కూడా. అయితే మండలాల ఏర్పాటు వల్ల గ్రామీణ ప్రాంతాల్లో పరిపాలన వికేంద్రీకరణ జరిగింది.

చిన్నా చితకా పనులకు మైళ్ల దూరం వెళ్లి సమితుల వెంబడ వేచి వుండే పరిస్థితి తప్పి పోయింది. మండలాల పరిహార్యుల నిర్ణయం, నిర్వహణలో లోపాలున్నప్పటికీ

పార్టీకి జీవం పోశారని కొందరు అన్నారు. మండలాల కంటే సమితులే మంచివి. 1959 నుంచి పర్యంతంగా వుంటే చెబుతున్న మాట ఇది. అయితే మండలాల పట్ల ప్రజలు మొగ్గు చూపుతున్నారు. ప్రజాభీష్టానికి వ్యతిరేకంగా పోవటం మంచిది కాదని ఆయన అన్నారు. జిల్లా సెంట్రల్ బ్యాంకుల్లో కో-ఆప్షన్ పెట్టి గత ముఖ్యమంత్రి కాంగ్రెస్ వాళ్లను గెల్చుకోనిచ్చిన మాదిరి గానే సమితులు.

మంత్రి రవీంద్ర రెడ్డి, వై.ఎస్. వర్గీయులైన ఇతర ఎమ్మెల్యేలు హాజరైనప్పటికీ సమావేశం ప్రశాంతంగా ముగిసింది. సమావేశం ప్రారంభం కావటానికి ముందుగా సి.ఎల్.పి. కార్యదర్శి కోదండ రెడ్డి లేచి ప్రస్తుత సమావేశం పంచాయితీ రాజ్ బిల్లు వరకే పరిమితమని చెప్పటంతో రవీంద్ర రెడ్డి లేచి బయటకు వెళ్లి పోయారు. దానితో అసమ్మతి గొడవ లేకుండానే సమావేశం ముగిసింది.

జమీన్‌రైతు
సంవత్సర చందా రూ. 100/-
అర్ధ సంవత్సర చందా రూ. 50/-
విడిప్రతి రూ. 2.00

సిఎంకు సివి ప్రశంస!

జోలికి పోయి చేతులు కాల్చుకోవటం మంచిది కాదని సోమవారం అసెంబ్లీ ఆవరణలో జరిగిన కాంగ్రెస్ శాసన సభాపక్షం (సిఎల్పి) సమావేశంలో పలువురు ఎమ్మెల్యేలు హెచ్చరించారు. మండలాలు మంచివైనా చెడ్డవైనా ప్రస్తుతం గ్రామాల్లో పాతుకు పోయాయి. వాటిని ఊడపెరికి గ్రామీణ ప్రజల మనోభావాల్ని దెబ్బ తీస్తే వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి నూకలు చెల్లి పోతాయని ఎమ్మెల్యేలు ఆందోళన వ్యక్తం చేశారు. తెలుగుదేశం హయాంలో అర్భాటంగా ప్రవేశ పెట్టిన మండలాలను కాంగ్రెస్ పార్టీ మొదట

గ్రామీణ ప్రజలు వాటి పట్ల మొగ్గు చూపుతున్నారు. ఈ పరిస్థితుల్లో మండలాల జోలికి పోరాదని నిర్ణయించడం ముఖ్యమంత్రి ఎన్నికల దూరదృష్టిని చాటుతోంది.

సిఎంకు సివి ప్రశంస

మండలాలను కొనసాగించాలని నిర్ణయించి నందుకు ప్రభుత్వ విప్ సివి శేషారెడ్డి ముఖ్యమంత్రిని అభినందించారు. సి.ఎల్.పి. సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలాలను కొనసాగించి ముఖ్యమంత్రి

మండలాలు, జిల్లా ప్రజాపరిషత్తుల్లో కో-ఆప్షన్ మంత్రం ఉపయోగించి కాంగ్రెస్ వాళ్లకు అధికారం కట్టబెట్టాలని సి.వి. కోరారు.

ప్రతి పంచాయితీ, మండలాల్లో, జిల్లా ప్రజాపరిషత్తుల్లో కాంగ్రెస్ వాళ్లు అధికారంలో వుంటే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు కష్టం కాదని ఆయన చెప్పారు.

సిఎల్పిలో అసమ్మతి గప్‌చిప్

సి.ఎల్.పి. సమావేశానికి మాజీ

పంచాయితీలకు సమాధి

కాంగ్రెస్ కొత్త ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పంచాయితీల సవరణ బిల్లు పంచాయితీలను సమాధి చేయడానికి ఉద్దేశించినట్టు దాన్ని మొత్తంగానే పరిగణించాలి. స్థానిక స్థాయిలో కూడా ప్రజాస్వామ్య ధర్మసూత్రాలను పలువరించే రాజకీయ పార్టీలు నిజమైన ప్రజాస్వామ్యానికి ప్రతీకలవదగిన గ్రామ పంచాయితీల విషయంలో ఎంత సంకుచితంగా వ్యవహరిస్తున్నారో దీన్ని బట్టి అర్థం చేసుకోవచ్చు.

పంచాయితీ వ్యవస్థ స్వరూపాన్నే మార్చి వారేస్తున్నారీ బిల్లు. గ్రామ సర్పంచ్‌ను పాత పద్ధతి ప్రకారం పరోక్ష పద్ధతిలో వార్డు సభ్యులు ఎన్నుకొంటారు. సర్పంచ్‌కు మండలంలో సభ్యత్వం వుండదు. మండలంలోని గ్రామాలనూ వార్డులుగా విభజించి, ఆ ప్రతినిధుల చేత మండలాధ్యక్షుడ్ని ఎన్నిక చేయిస్తారు. జిల్లా పరిషత్ ఎన్నికా అంతే. మండలాధ్యక్షుల బదులు, మండల స్థాయిలో ఎన్నికయ్యే వార్డు ప్రతినిధులు జి.ప్ర.ప. ఛైర్మన్‌ను ఎన్నుకొంటారు. మూడు వ్యవస్థలకూ ఎన్నికలు పరోక్ష పద్ధతిలో జరగడంతో పాటు, రాజకీయ పార్టీలకు ప్రమేయం వుండదు. గ్రామ పంచాయితీలో ఇద్దరు వార్డు సభ్యులను నామినేట్ చేసే అధికారం ప్రభుత్వానికి వుంటుంది. మూడు స్థాయిల్లోనూ కార్య నిర్వహణాధికారులు నియమితులౌతారు.

ఈ మార్పులతో కొత్త చట్టం రూపొందితే కాగితంలో పంచాయితీ వ్యవస్థ నిర్వీర్యమై పోతుంది. ఇటు సర్పంచ్, అటు మండలాధ్యక్షుడు లిస్ట్రీ నామ మాత్రం చేసిన తర్వాత పంచాయితీలవల్ల ప్రయోజన మేమి? సర్పంచ్‌కు మండలంతో, మండలాధ్యక్షుడికి జిల్లా పరిషత్‌తో సంబంధం లేనప్పుడు గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు ఏ మాత్రం ముందుకు జరగవు. అధికారులెవరూ వారి మాట వినరు. తమ సమస్యలు చెప్పుకోవడానికి వారికి వేదిక వుండదు. అధికారులు దయా ధర్మంగా విసిరేసే నిధులను అందుకొని, అధికారులే నిర్దేశించిన పనులను అమలు చేసుకోవలసి వుంటుంది. ప్రజావసరాల కను గుణంగా ప్రతిస్పందించే స్వేచ్ఛ, స్వాతంత్ర్యం వారికి వుండవు. అవి రెండూ లేని పంచాయితీల వ్యవస్థ మృతప్రాయమే.

పరోక్ష ఎన్నికల పద్ధతి వల్ల పదవుల్లోకి రావడానికి అవినీతి, అక్రమాలకు పాల్పడడం సాధారణమై పోతుంది కిర్సాపేలు, వార్డు మెంబర్ల కొనుగోళ్లు అనివార్యత అవుతాయి. పదవిలోకి వచ్చిన తర్వాత కూడా అవిశ్వాసం అవిశ్వాస తీర్మానం భయంతో పదవిలో వుండేవారి పూర్తి కాలమంతా సభ్యులను మచ్చిక చేసుకోవడానికి సరిపోతుంది. ప్రాదేశిక నియోజక వర్గ ప్రతినిధులనబడే ఈ సభ్యులకు, వార్డు మెంబర్లకు ప్రజలతో ప్రత్యక్ష ప్రమేయం వుండదు; బాధ్యతలూ లేవు. వారి కుండే ఒకే ఒక కార్యక్రమం పదవిలో వున్నవారి కాళ్లు పట్టి లాగి క్రిందకు త్రోయడం, లేనివాడిని ఎక్కించడం మాత్రమే. ఈ పరిస్థితులలో పంచాయితీ లెంత సుందర మురదస్థంగా తయారౌతాయో చెప్పాలా?

గ్రామ పంచాయితీలలో ఇద్దరు సభ్యులను నామినేట్ చేసే అధికారం పొందడం ప్రజాస్వామ్యాన్ని నిలువునా ఖూని చేయడమే. ప్రజలిచ్చిన తీర్పును, అధికార బలంతో వృధా చేయడానికి దొడ్డి దారి ఇది. ప్రజల మెజారిటీతో ఎన్నికైన వర్గాన్ని నిర్వీర్యం చేసి, తమకు అనుకూలురైన వాడిని పదవిలో కూర్చో బెట్టడానికి కుటిల యత్నం చేస్తే కంటే అసలు ఎన్నికలే జరపకుండా నామినేషన్లతో రాజ్యం చేయవచ్చు కదా?

ఏ ఉద్దేశ్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ బిల్లు ప్రవేశ పెట్టినా, గాంధీ మహాత్ముడు ప్రవచించిన గ్రామ స్వరాజ్యం అన్న సిద్ధాంతానికి తిలోదకాలిచ్చే ప్రమాదం కన్పిస్తున్నది. తాత్కాలిక రాజకీయ ప్రయోజనాల కోసం ఒక మహత్తరమైన ప్రజాస్వామ్య వ్యవస్థను హత్య చేయడం మహాపరాధం. బిల్లును సెలక్ట్ కమిటీకి పంపి వున్నారు కాబట్టి, చేసిన తప్పులు సవరించుకొని నిజమైన ప్రజాస్వామ్య స్ఫూర్తితో నూతన బిల్లు ప్రవేశ పెట్టడం సముచితం. కేంద్ర చట్టం ప్రకారం ప్రాదేశిక నియోజక వర్గాలు తప్పని సరి అయితే గ్రామ పంచా యితీలు, మండలాలనే వాటి క్రింద పరిగణించ చేయవచ్చు. సర్పంచ్, మండల, జి.ప్ర.ప. అధ్యక్షులకు ప్రత్యక్ష ఎన్నికలు జరిపించి; మూడు సంస్థలలోనూ ప్రజా ప్రతినిధులకు విస్తృతమైన అధికారాలు, బాధ్యతలు నిర్దేశించి; అవిశ్వాస తీర్మానం వంటి రాజకీయ అస్త్రంతో కాకుండా, పంచాయితీల మౌలిక ఉద్దేశ్యాలను భంగపరిచే ఎన్నికైన ప్రతినిధుల పైన కఠిన చర్య తీసుకునే అవకాశం కల్పించాలి. తద్వారా ప్రజా ప్రతినిధులు బాధ్యతతో నిబద్ధతతో తమ కర్తవ్యం నెరవేర్చేందుకు వీలు చూపించాలి. పంచాయితీల పై అధికార్ల పెత్తనం నివారించాలి. బదలీలు, నిధుల కేటాయింపు, పనుల నిర్ణయం వంటి వాటిలో ప్రజా ప్రతినిధులకు ప్రమేయం, స్వేచ్ఛ వుండేటట్లు ఈ సంస్థలు పనిచేస్తాయి. అధికారులు చేసే ఉత్తర్వులను ఎన్నికైన ప్రతినిధులు పాటించవలసి రావడం కంటే ఆ ప్రతినిధులను లేకుండా చేయడం ఉత్తమం.

పంచాయితీలకు నిర్ణీత గడువులో ఎన్నికలు జరిపించడమూ ప్రభుత్వ కర్తవ్యం. అది కాగితంలో వుండే వారి ఇష్టా నుసారం పంచాయితీ ఎన్నికలు ఆధారపడి వుండే దుష్ట సాంప్రదాయం పోవాలి. వాటిని ఎన్నికల కమీషన్ పరిధిలోకి తెచ్చి, అసెంబ్లీ పార్లమెంట్ల వలె చట్టబద్ధత కల్పించడం అవసరం.

70 శాతం ప్రజానీకం గ్రామాలలో నివసించే భారతదేశంలో ప్రజాస్వామ్యం పరిఢవిల్లా లంటే శాసన సభలు ఎట్లా అవసరమో, పంచాయితీలూ అంతే అవసరం. ఈ వాస్తవాన్ని పాలకులు గ్రహించ లేక పోవడం దురదృష్టకరం.

ఇంజనీర్లు, కాంట్రాక్టర్లను ఉరితీసే ప్రభుత్వాలుండాలి!

జనవాణి

నెల్లూరు టౌనులో తుఫాను వచ్చే సమయంలో తారు నేలమీద రాయడం లేదని, తారులో కంకర మునవడం లేదని "జమీన్‌రైతు" కాకినాల చేస్తూనే వుండింది. బాగా ఎండిన కరవాడ చేప వంటి రోడ్ల నిర్మాణ కాంట్రాక్టర్లు, ఇంజనీర్లు కలిసి కమ్మగా భోంచేయడమూ జరిగి పోయింది. నవంబర్ 11 తేది పత్రికలో "కండ్లేరులో ఒక్కవానకే కూలిన కాంక్రీటు గోడను" గుర్చి కూడా వ్రాశారు. ఆ నెల 17 తేది హైదరాబాద్‌లో రాష్ట్ర ఇర్రిగేషన్ మంత్రి శ్రీ వి. శంకరరావు పత్రికల వారితో మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుండి ఇర్రిగేషన్ శాఖవారు నిర్మించిన చెక్‌డ్యాములు 30 శాతం అసలు భూమి మీద కనపడడం లేదని, ఆ పనికి కారకులైన కాంట్రాక్టర్లు, ఇంజనీర్లపై చర్య తీసుకోవడానికి రంగం సిద్ధం చేసినట్లు చెప్పారు. పనులు చేయకుండా బిల్లులు పాస్‌చేసి ఇంజనీర్లు, వాళ్లకు లంచాల గడ్డి పెట్టి కాంట్రాక్టర్లు మనదేశంలో ఎక్కువై పోయారు. స్వర్గముళినది మీద కట్టిన వంతెన కూలి పోయేటట్లు చేసిన ఇంజనీర్లు, కాంట్రాక్టర్లకు ఏవిధమైన శిక్ష విధించారు?

గుంటూరు నుండి చైనాకు పంపబడిన పొగాకు పెట్టెలలో రాళ్లు వచ్చాయన్న వార్తాంశాన్ని తెలుసుకొన్న ఆక్కడి ప్రభుత్వం ముగ్గురు చైనా అధికారులను బహిరంగంగా ఉరి తీసింది. అట్టి చేవగల ప్రభుత్వాలు వచ్చే వరకు మనదేశం బాగుపడదు.

కావలి - బత్తల కొండయ్య

సిగ్గుగా లేదా?

నవంబర్ 11 తేది "జమీన్‌రైతు" లో టౌన్‌లోని టెలిఫోన్ల పనితీరుపై మీరు రాసిన సంపాదకీయం సాహసోపేతంగా వుంది. టెలిఫోన్ శాఖవారు ఆ విషయాన్ని చదివి సిగ్గుపడి వుండాల్సింది. వారికది లేనట్టుంది. వాటి పనితీరు అట్లనే వుంది. ఏది ఏమైనా ప్రజల వాణిని ధైర్యంగా ప్రతిఫలింప చేసినందుకు కృతజ్ఞతలు.

నెల్లూరు - ఎస్. రామచంద్రరావు

ఆపరేషన్‌తో సంబంధంలేదు

కుటుంబ నియంత్రణ ఆపరేషన్‌వల్ల లైంగిక అసంతృప్తి కలుగుతుందన్న ప్రచారంలో ఎంతమాత్రం నిజం లేదు. ఇది అపోహ తప్ప వాస్తవం కాదు. అపోహతో వేలకు వేలు ఖర్చు పెట్టి బూటకపు సామర్థ్య మందులు తింటారు తప్ప వాస్తవాలను చెప్పే సెక్సాలజిస్టును కలవకపోవడమే అసలు చిక్కు.

-డా. ఇ. రాజగోపాల రెడ్డి

నెల్లూరు

50 ఏళ్ళ క్రితం ఈ వారం

1.1.1944

పేజీలు 6, వెల 0-1-6

కడపటి యుద్ధవార్తలు

రష్యా సేనలు 4 తెదిన పాత పోలెండు (1939 పూర్వపు) సరిహద్దులు దాటి పశ్చిమంగా పూరోగ మనం చేయటం ప్రారంభించాయి. జర్మన్ సైన్యాలు ప్రతిఘటన మూల తలదాచుకుండా, త్వరత్వరగా కాలిక బద్ధి చెలుతున్నాయి.

రెండు వాయులుగా రష్యా సైన్యాలు పాత సరిహద్దులు దాటినాయి. కోరోస్టెలన్ మండి బయలు దేరిన రష్యన్ సేన, బెలిన్‌స్కు పట్టుకొని పోలెండు సరిహద్దు దాటి, పార్సీ పట్టణ మార్గంగా వాల్లు మైళ్లు ముందుకు పోయింది.

రెండవ దళం జిటోమర్ - రావినో-వార్సా రోడ్డు మీద ముందుకు సాగిపోతూ, నోవో గ్రాడ్ వోలిన్‌స్కి మీదుగా, పాత పోలెండులోకి 15 మైళ్లు చొచ్చుకు పోయింది. ఈ రంగంలో జర్మన్ ప్రతి ఘటన బాగా వున్నట్లుంది.

గ్రామసీమలు

ఇందుకూరుపేట

కర్నాటక హైరన కిర్సనాయిల్ సరిగ్గా పొయ్యడం లేదు కారణాలు ఎన్నో వుంటవి. పెద్దలారా! ఇక మార్గమెట్లా?

- పౌరుడు

గూడూరు

మైకా లోర హర్షు గారు కలకత్తాకు మార్చు. హరన్ గారి చార్జిలో వుంది. వీరికో కూడ మైకా మిషన్ నుండి ఎన్నుకోబడిన వారు మరిద్దరుండి మైకాను పరీక్షిస్తారట. వీరిలో వివాదం వస్తే కలకత్తా నుండి విమానం మీద హర్షుగారు వచ్చి పరిష్కరిస్తారట - మైకా వ్యాపారులకు మంచి అవకాశమే అధికారాన్ని సద్వినియోగం కొస్తె?

విడవలూరు

మా పంచాయితీ బోర్డు ప్రెసిడెంటు నిర్లంధ కుసుమం అంటె పెద్దవాసన లేకుండడమే సుగుణం. ఇక పంచాయితీ బోర్డు ప్రెసిడెంటులో? మూలాల్లూగా పటక, రావాలు, డిక్రీలు, చర్యలు, ఏ గతి బట్టి పోయినవో? వచ్చిన అధికారుకు వారికి జలనమర్థ్యామితో వది, ఇక ఎట్లా మా గతులు?

- పౌరుడు

నెల్లూరు ముచ్చట్లు

కాలేజి కమిటి

నెల్లూరు పాలిటిక్సు చూస్తుంటె ఒక్కొక్కప్పుడు బలె తమాషాగా మారుతుంటవి. ఉనరవెర్లి మొదలి గత సంవత్సరం "కాలేజి కమిటి వారు రాజా గారితో వివాదం పెట్టుకొని పంది కొరియాడకొచ్చిన ఆ ఫస్టు గ్రేడ్ కాలేజిని కాస్తా

రెండవ 10 పేజీలో

ఈనాటి నాయకులకాయన ఆదర్శప్రాయం!

[డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి గారికి నాగార్జున విశ్వవిద్యాలయం డాక్టరేట్ ఇచ్చిన సందర్భంగా ఈ వ్యాసం [illegible]]

నాగార్జున విశ్వవిద్యాలయం బెజవాడ గోపాల రెడ్డి గారికి గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసి [illegible] శ్రీ వెంకటేశ్వర [illegible]

పి.వి. రమణారెడ్డి

విశ్వవిద్యాలయాలు డాక్టరేట్ పదవులతో సత్కరించడం [illegible] రాజకీయ సాహిత్య రంగాలలో [illegible]

[illegible] ప్రత్యేకించి [illegible] విద్యార్థి దశలోనే మహాత్మాగాంధీ పిలుపు నందుకొని [illegible] విశ్వకవి రవీంద్రుని శిష్యరికం [illegible] ప్రభావితులయ్యారు. ఆ ప్రభావం గోపాల రెడ్డి గారి జీవితంలో, సాహిత్యంలో అనేక సందర్భాలలో ప్రతిబింబిస్తున్నది.

చిన్న వయస్సులోనే తండ్రి పట్టాభిరామి రెడ్డి గారితో కలిసి మద్రాసులో జరిగిన అఖిల భారత కాంగ్రెసు సమావేశానికి హాజరై కాంగ్రెస్ పట్ల ఆకర్షితులయ్యారు. అప్పటి నుంచి అప్పటి వరకు కాంగ్రెసు వాదిగానే జీవితం గడుపుతున్నారు. కాంగ్రెస్ పట్ల రెడ్డి గారికి అచంచలమైన విశ్వాసం. [illegible] కాంగ్రెస్ పార్టీకి [illegible] ఉన్నా ఆయనకు గల నమ్మకం, పార్టీ మార్పిడి రాజకీయాలంటే ఆయనకు ఏవగింపు. [illegible]

గోపాల రెడ్డి గారి రాజకీయ జీవితం విస్తృతమైనది. విస్మరించరానిది. రాజకీయాలలో నైతిక విలువలకు ప్రముఖ స్థానాన్ని కల్పించిన నాయకులలో ఆయనొకరు. ఆయన తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో అనేక పదవులు అలంకరించారు. ఆయన నిర్వహించిన ఆ పదవులు [illegible] పొందాయి. [illegible] ఏ పదవి చేపట్టినా గోపాల రెడ్డి గారు తన పాలనా దక్షతను, నిష్పాక్షిక వైఖరిని ప్రదర్శించారు. [illegible] ప్రగతికి, ప్రజాక్షేమానికి [illegible] పాటుపడ్డారు. తరువాత రాజకీయ నాయకులకు ఆదర్శ ప్రాయులు, అనుసరణీయులయ్యారు.

సాహిత్య రంగానికి గోపాల రెడ్డి గారు చేసిన సేవ అపారమైనది. విశిష్టమైనది. క్రియాశీల రాజకీయాలలో దీర్ఘకాలం [illegible] జీవితాన్ని గడిపిన వ్యక్తి అంతటి సాహిత్య సేవనందించటం అపూర్వం. అసమానం.

గోపాల రెడ్డి గారు ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ అధ్యక్షులుగా రెండున్నర దశాబ్దాల కాలం కొనసాగారు. ఆ కాలంలో అకాడమీ మూడు పువ్వులు, ఆరు కాయలుగా విరాజిల్లింది. అనేక గ్రంథాలు ప్రచురణకు నోచుకున్నాయి. ఎందరో కవి పండితులకు సహాయ సహకారాలు, ప్రోత్సాహము లభించాయి. ఆయన అధ్యక్ష పదవి కాలం ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీకి స్వర్ణయుగం అంటే అతిశయోక్తి కాదు. తెలుగు భాషా సమితికి కూడా చాలా కాలం అధ్యక్షులుగా వ్యవహరించారు. కేంద్ర సాహిత్య అకాడమీలో రెండు పర్యా[యాలు] సభ్యులుగా వుండినారు. "జ్ఞాన పీఠము" నకు సభ్యులుగా, అధ్యక్షులుగా గురుతర బాధ్యతలు నిర్వహించారు. సాహిత్య సంస్థల ద్వారా గోపాల రెడ్డి గారు చేసిన సేవలు మరువ రానివి.

ఆయన అనువదించిన కవులు ముగ్గురు మాత్రమే. వారిలో ప్రముఖులు, ప్రథములు తన గురుదేవులైన విశ్వకవి రవీంద్రులు. రెండవ వారు మిర్జాగాలిబ్. మూడవ వారు ఇక్బాల్. రవీంద్రుని రచనలు చాలా తెనిగించారు. ఆయన ఆంధ్రీకరించిన రవి కవి నాటికలకు కేంద్ర సాహిత్య అకాడమీ అనువాద బహుమతి లభించింది. గాలిబ్ ఉర్దూలో రచించిన ప్రేమ శతకాన్ని తెనిగించారు. ఇక్బాల్ రచించిన కొన్ని కవితలను, "పిర్యాద్ జవాబ్" అనే కావ్యాన్ని ఆంధ్రీకరించిన ఖ్యాతి వీరికే దక్కింది.

కొరవ 8 పేజీలో

ఆంధ్రా టాగూరు

జయంపు కృష్ణ

విశ్వభారతిలోని
విద్యాన్ని చదివారు
సాహిత్యవనములో
సేద్యాన్ని నేర్చారు
విశ్వకవి టాగూరు
అడుగుజాడల తీరు
కవితల్లో జావళ్లే
కదను తొక్కించారు
పెన్నానది తీర నెల్లూరు వాడ
వన్నె తెచ్చించిన రెడ్డి శ్రీ బెజవాడ
వెను తిరిగి చూడరు
వెనకడుగు వేయరు
గోటి ఆలోచనలు
సూటిగా వుంటాయి
సూర్యుని కిరణాల్లా
స్పష్టిస్తుంటాయి
సూరీళ్ల వేయనులో
ఎయ్యేళ్ళ కృషి చేసి
వెలికి స్వర్ణమంగా
అడుగులేస్తున్నారు
జన రాజకీయాలు
అక్షరాలలో కలిపి
సరికొత్త ఫార్ములా
వెలికి తీశారు
పదవితో పదములో
ప్రజల గొల్కల మీద
అంతెత్తు శిఖరాలు
అవలీలగా నెక్కి
కవిత జండా ఎగురవేశారు
కమ్మని ఈ ఆంధ్ర టాగూరు

మద్రాసు వైభవం నెల్లూరీయుల ఘనతే!

[మద్రాసు మహా నగర నిర్మాణంలోను, ఆ తర్వాత దాని క్రమాభివృద్ధిలోనూ నెల్లూరు జిల్లా పాత్ర, నెల్లూరీయుల ప్రమేయం ఎంతో వుంది. మద్రాసు సంస్కృతీ వికాసంతో నెల్లూరీయుల ప్రభావం ప్రగాఢంగా వుంది. ఈ చారిత్రక వైభవాన్ని ఎంతో ఓర్పుతో, నేర్పుతో పరిశోధించి తులనాత్మక పరిశీలన వ్యాసం రచించారు - హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీ అర్థిక శాఖ ప్రొఫెసర్ ఎం. అచ్చిరెడ్డి గారు. ఆ వ్యాసాన్ని ధారావాహికంగా ప్రచురిస్తున్నాము. ఈ వారం ప్రథమ భాగం. వ్యాసానికి పరిచయం మాత్రమే - సంపాదకుడు]

చెన్నపురి నగరపు రాజకీయార్థిక సాంఘిక చారిత్రాత్మక పునాదులను నిర్మించి, వాటిని పెంపొందించి స్థిరీకరించిన ఘనత తెలుగు వారిది. అందులో మహాభాగం నెల్లూరీయుల దనడం విపర్యాసం అత్యుక్తి కాదు. మన నెల్లూరీయులకు చెన్నపురి చుట్టుపట్ల ప్రాంతాలతోడ సన్నిహితమైన, సుస్థిర చారిత్రక, సాంస్కృతిక, ఆర్థిక సంబంధాలు నెలకొని పున్నట్లు [illegible] లభిస్తున్నాయి. పింగళి ఉగాది సంచికగా వెలువడిన జమీన్‌రైతులో చాలా సందర్భాలలో [illegible] వివరాలున్నాయి. విశిష్టమైన ప్రాంతీయ స్థానికుల చరిత్రలు పాలించిన [illegible] పెంపొందించిన (తూర్పు) కర్ణాటకలో నెల్లూరు మండలమొక అంతర్భాగమని శ్రీ నేలటూరి వెంకట రమణయ్యగారు చెప్పారు. కర్ణాటక నేలిన పల్లవులు, చోళులు మొదలైన వారి కాలంనాటి నెల్లూరు మండలపు వైభవాన్ని శ్రీరామచంద్రరావు గారు శోధించారు. దుగరాజపట్నం అర్మగాన్ను పేట ఆంగ్లేయ ఈస్టిండియా కంపెనీ వారెల్ల చెన్నపట్నంలో కాలూనింది.

ప్రొఫెసర్
ఎం. అచ్చిరెడ్డి
ఎం.ఎ.పి.హెచ్.డి

శ్రీ పట్టాభిరామిరెడ్డి గారు వ్రాసింది. విజయనగర సామ్రాజ్యపతనానంతర దశలో ఉత్తరం పెన్నాది నుంచి దక్షిణం కంచి వరకు నెల్లూరు సీమ విస్తరించి వున్నట్లు వెంకటగిరి పాలకుల జాగీర్లను బట్టి తెలుస్తున్నది. కృష్ణానదీ నదుల మధ్యనున్న తూర్పు సముద్ర తీర ప్రాంతమంతా కర్ణాటక యని వ్యవహరింప బడగా, దానాపు చెన్నపురి-కాపం నది నుంచి ఉత్తరాన కృష్ణానది వరకు గల సరిహద్దు నెల్లూరు సీమగా పిలిచారు. ఉదయగిరి, కొండవీడు వంటి రాజకీయ కేంద్రాలు పతనమైపోయినా నెల్లూరు పట్టణం మాత్రం యథాస్థానంగా, వాణిజ్యకేంద్రంగా విరాజిల్లుతూనే కర్ణాటక నవాబులకు పాలనా స్థావరంగా వుండింది. ఆ తరువాత 1640 చెన్నపురి స్థాపన జరిగిన తర్వాత ఆంగ్లేయులు కూడా నెల్లూరు మండలపు వైశిష్ట్యాన్ని గుర్తించి చెన్నపురి మనుగడకు అవసరమైన వ్యాపారపు హంగులను రూపొందించారు. చెన్నపురికి విద్యాపరమైన రాకపోకలు, వ్యవసాయోత్పత్తులు, వీటి వనరులు తదితర వసతులను ప్రోత్సాహిక భాగోళికమైన సూత్రాలనవలంబించి రూపొందించారు. అటువంటి సామీప్య

సంబంధాలన్నీ కలిసి చెన్నపురాన్ని చాలామంది నెల్లూరు భావనా రీతులలో వృద్ధిచెందునట్లుగా మలిచాయి.

మదరాసు [illegible]కాలంలో [illegible] తన రాజకీయానుభవాలను జమీన్‌రైతు పింగళి ఉగాది సంచికలో [illegible] గోపాలరెడ్డిగారు స్పష్టీకరించారు. ఆంధ్రదేశాన్ని ఆరవ దేశాన్ని కూడా నెల్లూరు తన సంస్కృతిలో కలుపుకొన్నదని శ్రీరమణారెడ్డిగారు తెల్పారు. బ్రిటిష్ వెలసిన చెన్నపట్నానికి నెల్లూరీయులు వెళ్లడమేగాక, ఆ ప్రాంతపు తమిళులు, పుదూరు ద్రావిడులు, కొందరు మొదలియార్లు మొదలైన వారు పలు నెల్లూరు సీమ దక్షిణ ప్రాంతాలకు చేరారు. రామదాసు ఇటువంటి వలసకుల (Migrants) సంఖ్య బాగా పెరిగింది. విద్యక వాణిజ్యాలకై వర్తకులు, వైశ్యులు; విద్యార్జనకై మొదట బ్రాహ్మణులు, తరువాత బ్రాహ్మణేతరులు నెల్లూరు మండలం నుంచి చెన్నపురికి వెళ్లారు. నెల్లూరు పల్లెకాపుల మద్రాసు చదువు గురించి, నెల్లూరు పండితులు, అధికార సాహితీవేత్తల మదరాసు జీవనాన్ని గూర్చి కూడా క్రియాశీలురు [illegible] కోదండరామిరెడ్డి

కొరవ 11 పేజీలో

చరిత్రకెక్కిన సింహపురి మహిళా, ధరిత్రి దద్ధరిల్లకదంతొక్కుతూ కదలిరా!







సారా నిషేధ మహోద్యమ విజయంతో సాంఘిక విప్లవం సృష్టించి, ప్రపంచ చరిత్రలో చరితార్థ స్థానం సాధించిన సింహపురి మహిళా లోకానికి నీరాజనాలర్పించను, రానున్న తెలుగుదేశం పాలనలో స్త్రీ లోకానికి చేయనున్న సంక్షేమాలన్నిటినీ వివరించను

జనవరి **7** తేది సాయంత్రం ఏసి స్టేడియంలో

తెలుగు మహిళా విధి విధాన నిర్ణాయక సదస్సు

ఆడపడుచుల ఆరాధ్య దైవం

శ్రీ నందమూరి తారక రామారావు

మహిళా లోకాన్ని సమ్మోహన పరిచే

లక్ష్మీపార్వతి


యువతకు స్ఫూర్తినిచ్చే

దగ్గుపాటి వెంకటేశ్వర రావు

కదలివచ్చే చైతన్య తరంగం

నారా చంద్రబాబు నాయుడు

ఇంకెందరో తెలుగు నాయకుల ఆధ్వర్యాన జరుగనున్నది. ఈ మహాసదస్సుకు సింహపురి మహిళా లోకం తరలి వచ్చి, మరొక చరిత్రకు నాంది పల్కాలని ఆహ్వానిస్తున్నాను.



- సోమిరెడ్డి చంద్రమోహన రెడ్డి

తెలుగు మహిళా సదస్సు ఆహ్వాన సంఘ అధ్యక్షుడు

జిల్లా తెలుగుదేశం కమిటీ అధ్యక్షుడు

నెల్లూరు రాజకీయాల్లో విలక్షణుడు

ఎన్టీఆర్

[illegible]

వెంకయ్యనాయుడు

[illegible]

పెంచలయ్య సదస్సు సంవాదం

[illegible] ... 16 [illegible] ... 80 [illegible] ... 5 [illegible]

ఆర్యవైశ్య సభ

[illegible] ... 2 [illegible]

పత్రి సుబ్బారావుకు ఘన సన్మానం

[illegible] ... 31 [illegible] ... 84 [illegible] ... 30 [illegible]

కొరవ 7 పేజీలో

సణుగుడు

* ఎవడబ్బ సొత్తు ఈ రోడ్లు ?

* పాపము శమించు గాక !

తెలుగుదేశం మహిళా సదస్సుకు రోడ్లు దురాక్రమిస్తున్న తీరు చూస్తుంటే - ఎవడబ్బ సొత్తు అన్న ఎన్టీఆర్ పాటన్ డైలాగ్ తిరిగి ఆయనకే అప్పచెప్పాలనిపిస్తుంది. ఇంతకు ముందు కూడా చాలా రాజకీయ సభలు జరిగాయి. రోడ్లలో ఆర్చీలు కట్టారు. కాని వీరి వలె రోడ్లను తమ తాతముల్లె వలె దురాక్రమించడం ఎప్పుడూ జరగ లేదు. స్వాగత ద్వారం కడితే రోడ్డు పూర్తి వెడల్పుకు, లారీలు, బస్సులు వెళ్లగల్గే ఎత్తుకు కట్టడం ఆనవాయితీ. దానివల్ల

డోలేంద్ర

ట్రాఫిక్‌కు పెద్ద అంతరాయం వుండదు. కాని తెలుగుదేశం నాయకులు మరి కక్కుర్తికి పోయి సరి, పరిహాసదుగుల వెడల్పుతో ఆడ జాగ తగిలే ఎక్కువ లో కట్టుకున్నారు. అందువల్ల అవి రోడ్డు మధ్యకు వచ్చాయి. దీనితో అన్ని వాహనాలకు కూడా కష్టంగా వుంది. ఈ కక్కుర్తి వల్లే అర్చీలు పూర్తిగా కట్టక మునుపే లారీలు వాటిని కూలద్రోసి వెళ్తున్నాయి.

సదస్సు కోసం 150 స్వాగత తోరణాలు కట్టాలని నిర్వాహకులు సంకల్పించారు. ఈ కాంట్రాక్టు సోదాత్తు ఎన్టీఆర్ అంత కంపెనీ తీసుకున్నదట. ఆర్చీలకని డబ్బు తీసుకొని, రోడ్డుకు అటు ఇటు నాలుగు చవక కర్రలు నాటి, మధ్య బ్యానర్ కట్టి అదే స్వాగత తోరణం పొమ్మంటున్నారు - గుంటిపేట తెలుగు వ్యాపారులు. దీనివల్ల రోడ్డు మధ్యలో గుంటలు పెట్టేస్తున్నారు. ఎసి స్టేడియం నుంచి ఎసి సెంటర్ వరకు ఐదారు కిలోమీటర్ల రోడ్డు ఎందుకూ పనికి రాకుండా పోతుంది.

రాజకీయ పార్టీలు రోడ్ల విధ్వంసం చేస్తుంటే మనం చూస్తూ పూరుకోవాలా? అడిగే వారెవరూ లేరా?

* * *

నెల్లూరుకు విచ్చేస్తున్న శిరోమణి శ్రీమతి లక్ష్మీపార్వతి మెప్పు పొందడానికి జిల్లా నాయకులు పడుతున్న తాపత్రయం చూస్తే ఛీ అన్పిస్తుంది. పార్టీ అధినేతకు స్వాగతం పల్కడం, సత్కారాలు చేయడం సర్వసాధారణం. కానీ నాయకుడి సతీమణికి; అందులోనూ తెలుగు సంస్కృతిని అవహేళన చేస్తూ కట్టుకొన్న వాణ్ని, కన్న బిడ్డల్ని గాలికి వదలి రెండవ పెళ్లి చేసుకున్న ఒక మహిళను ఆదర్శమూర్తిగా, త్యాగ ధనురాలిగా, పతివ్రతా శిరోమణిగా అభివర్ణిస్తూ, ఆకాశాని కెత్తుతూ స్వాగత తోరణాలు కట్టి, పంచరంగుల వాల్ పోస్టర్లు ముద్రించి, నింగిని తాకే కటౌట్లు పెట్టి కీర్తించడం చూస్తే, పదవుల కోసం మన రాజకీయ వాదులు ఎంత దిగజారుతారా అన్పిస్తుంది. లక్ష్మీపార్వతి ఎవరని? ఆమె పార్టీకి ఏమి సేవ చేసిందని ప్రజలకు ఏమి ఒరగ బెట్టిందని ఆమెను గౌరవించాలి? కీర్తనలు పాడాలి ? ఆమె కరుణ లేకుంటే టిక్కెట్లు రావనే భయంతో తప్ప!

* * *

ఎసి స్టేడియంలో స్టేజీ దగ్గర చేరిన ఇద్దరి సంభాషణ నా చెవిలో పడింది!

మహిళా సదస్సుకు మహిళలంతా తరలి రావాలని నాయకులు పిలుపు నిస్తున్నారే - మరి వారి కుటుంబ సభ్యులను సదస్సుకు తీసుక వస్తున్నారా?

అమ్మో, అంతేమైనా వుందా?

ఏమి, ఎందుకంత భయం?

ఎన్టీఆర్ మనసు చలించి, తనూ పెద్దగంధం సుబ్బారావులుగా తయారు చేసుకొని ప్రయత్నిస్తే అంతేవైనా వుందా?

శివ, శివా!

పాపం శమించు గాక!

అమంగళం ప్రతిహతమగుగాక!

నెల్లూరు ముచ్చట్లు

(6 పేజీ కొరవ)

నిధి వసూలు చేసి సమర్పించారు. శ్రీ జైల్ సింగ్ ఈ దాతల జాబితా చదివారు. [illegible] వ్రాసిన పద్యాలను శ్రీ ఆర్రా కృష్ణమూర్తి శ్రావ్యంగా గానం చేశారు.

సుబ్బారావు గారి గౌరవ నిధికి విరాళాలిచ్చిన దాతల పేర్లు పై వారం ప్రకటిస్తాము.

మురికి కాలువల్లో బంగారం

నెల్లూరు చిన్నబజారు బంగారంగళ్ల దగ్గరుండే సైడు కాలువల్లో నుంచి మురుగు మట్టిని తోడి, బంగారు కోసం వెతుకు తుంటారు. కొందరు పేదలు ఆ కాలవల్లోకి ఆ బంగారెట్లా వస్తుంది. దాన్ని ఎట్లా బయటకు తీస్తారు అనే విషయమై ఆసక్తి దాయకమైన ప్రసంగం- ఒకటి తయారు చేశారు శ్రీ గ్రిద్దలూరు గోపాలరావు. 13 తేది గురువారం మధ్యాహ్నం 12.40 గంటలకు విజయవాడ కేంద్రం నుంచి రేడియోలో ప్రసారమౌతుంది ఆ ప్రసంగం వినండి!

మరణం

తోటపల్లి గూడూరు మండలం చిన్నచెరుకూరు గ్రామ పంచాయితీకి దీర్ఘకాలం సర్పంచ్‌గా పనిచేసిన పొమ్మయ్య, అభ్యుదయ రైతు శ్రీ గూడూరు వెంకట నారాయణ రెడ్డి 24 తేది మధ్యాహ్నం విద్యుద్ఘాతం రోజు పరమపదించారు. వెంకట నారాయణ రెడ్డి స్వర్గీయ శ్రీనివాస కుటుంబ రామయ్యకు మేనమామ కుమారుడు; ఒకనాటి జిల్లా రాజకీయ ముఖ్యుడు మేమారెడ్డి వెంకురెడ్డికి అల్లుడు. ఆయనకు భార్య, ముగ్గురు కొడుకులు ఇద్దరు కుమార్తెలు వున్నారు.

వారి కుటుంబానికి మా సానుభూతి

చూడబోము

(మొదటి పేజీ కొరవ)

పదవీ ప్రమాణం చేయబోతున్నట్లుగా వుంది, అన్నారు రమేష్ రెడ్డి తన్మయంతో మాట్లాడుతున్నా రాయన. ఎన్టీఆర్ నాయకుడుగా వున్నప్పుడు, అధికారంలో వున్నప్పుడు, లేనప్పుడు కూడా ఎప్పుడు నెల్లూరుకు వచ్చినా ఆయన అభిమానులు తమ ప్రత్యేకత నిల్పుకొంటున్నారు. ఈసారి కూడా ఆ ఆనవాయితీ తప్పకుండా ఎవరూ పూహించని రీతిలో అన్నగారికి బ్రహ్మరథం పట్టాం అన్నారు రమేష్.

నెల్లూరు సబ్. జడ్జి కోర్టులో

I.A. No. 1452 / 92
, O.S. No. 11/1990

కెనరా బ్యాంకు, నెల్లూరు rep by Senior Manager- పిటీషనరు/వాది

Vs

1. శ్రీ లక్ష్మీప్రసన్న ఏజెన్సీస్, నెల్లూరు వగైరాలు
-రెస్పాండెంట్లు/ప్రతివాది

To,
2. పొదమేటి బాలసుబ్రహ్మణ్యం, S/o. లక్ష్మయ్, వ్యాపారం, 13/278, ముత్తురాజా వారి వీధి, నెల్లూరు - 1 అనువారికి

ఈ పంబరున పిటీషనరు ఆర్డరు 34 రూలు 6 (3) & 151 ప్రకారం రెస్పాండెంట్ల పై Final Decree నిమిత్తర్వు చేయమని కోరుచు పై నంబరు పిటీషను దాఖలు చేసియుండుటకు గాను మీకు నోటీసు నిమిత్తం 17.1.1994 తేదీకి వాయిదా వేసి యున్నది. కాన యందు విషయమై మీకు గల ఆక్షేపణలను వాయిదా రోజు ఉదయం 10.30 గంటలకు పై కోర్టు వారి ఎదుట హాజరై తెలుపుకొనవల లేని యెడల మీ పరోక్షమున కేసు విచారించి తీర్మానించబడును.

పి. శేషాచలం
పిటీషనరు తరపు అడ్వొకేట్, నెల్లూరు

ఒంగోలు జిల్లా జడ్జి కోర్టులో

O.P. 250 /93

చేరా రాజేశ్వరమ్మ వగైరా - పిటీషనర్లు
చేరా రాజేశ్వరి వగైరా - రెస్పాండెంట్లు

To, చేరా రాజేశ్వరి
D/o. పోతురాజు,
16-2-147/55A, Ananda Nagar,
Malakpeta, HYDERABAD - 36

పై నంబరులో పిటీషనర్లు 2,3 రెస్పాండెంట్లు అయిన I.D.P.L. Company వారి నుంచి రావలసిన Contribution Profit Fund Gratuity Insurance ల మొత్తం రూ. 1,21,200/- లు రాబట్టుకొనుటకు సక్సెషన్ సర్టిఫికేట్ నిమిత్తం దాఖలు చేయగా మీకు నోటీసు జారీ కానందున పేపరు ప్రకటన ద్వారా జారీ చేయుటకు **18.1.94** తేదీకి వాయిదా అయివున్నది. ఆ రోజు పై కోర్టులో హాజరై ఆక్షేపణలు తెల్పుకొన వలెను. లేనిచో పరోక్షమున తీర్మానించెదరు.

బి. కపర్ధి
అడ్వొకేట్, చీరాల

NOTICE

నెల్లూరు సబ్ కోర్టు

O.S. No. 16 / 93

M/s. S.R. Finance, Nellore rep by its partners
1) Nellore Dasaradharami Reddy, 2) Nellore Hemavathi - - - వాదులు

మరియు

1) Ponugoti Pitchamma
2) Ponugoti Ramanamma
3) P.Prasad Rao -ప్రతివాదులు

Address:
D1 - పొనుగోటి పిచ్చమ్మ, W/o. వెంకటరెడ్డి
D2 - పొనుగోటి రమణమ్మ, W/o. రాఘవరెడ్డి
వ్యాపారము, వెదంవారి అగ్రహారం, నెల్లూరు.

పై కేసును మొకు నోటీసు నిమిత్తం 1.2.94 తేదీ వాయిదా వేసి యున్నారు. సదరు తేదీ నాడు ఉదయం 10.30 గంటలకు పై కోర్టు నందు మీరు గాని, మీ పరోక్షమున గాని, సమాధానము చెప్పగల వకీలు ద్వారాగాని, హాజరు కాని యెడల కేసును మీ పరోక్షముగా తీర్మానించబడును.

యస్. శ్రీనివాసుల రెడ్డి
వాదుల అడ్వొకేట్, నెల్లూరు.

శివారెడ్డి పద్యాలు

తెలుగుదేశం

ఆ దినాల్లో మనుషు ఆరాధ్యదైవమ్ము
ఎన్టీరామారావు అంటె కవితే
ఇప్పుడీ దినాల్లో ఏమి ప్రాయాలన్న
ముప్పుకొనరి బిళ్ళ తప్పుకింద!

కలసి రాక రైముకాంగ్రెసు పడిపోత
కన్నుమూస్తె, మంట్లొ కలసిపోతె
దిక్కు మొక్కు లేని కుక్క దానే యింక
ఇండియాకు పెద్ద గండమేర!

కావాలంటె వీకు కాంగ్రెసు పార్టీలో
సీటు దెచ్చి వీకు చేతికిస్త,
ముప్టితెలుగుదేశం మూణ్ణాళ్ళ ముచ్చట్లు
ఏమిగాదు దీంతో రామారావు!

కొత్తగాదు మనకు కీలుబొమ్మరమ్ము
కాంగిరేసు మనలుస్ప్పతల్లి
నాకలోకమేత నక్కిర తెలుగోళ
కాంగిరేసు సంస్కర్తబెద!

ప్రాకులాడుతారు పైపైన ఐదకారు
పదవులంటె చాల ప్రీతియిక్కరు!
ఎందుకీ దురాశ ఏనాడు బోతాము
సెప్పుగాదు దాపు సెప్పిరాదు!

మంత్రులింతమందిమిలుమాయ్యమయ్యాగ
రాజాలింత మంది రాలిపాయిరో
గద్దెపైకి బొయ్యి సుద్దరించేదేంటి
ఎన్టీయారు! మాటకంటు సెలవు.

ఆదర్శప్రాయం

(4 పేజీ కొరవ)

క్రియాశీల రాజకీయాలకు స్వస్తి చెప్పి, పదవీ విరమణ చేసి సింహపురికి తిరిగి వచ్చిన తరువాత గోపాల రెడ్డి గారు స్వీయ రచనలకు ఉపక్రమించారు. వారిలో అంతర్లీనంగా ఉండిన సృజనాత్మక శక్తి దాను రాను ప్రబలమై ప్రజ్వరిల్లి వారిని స్వతంత్ర రచనా వ్యాసంగానికి ప్రేరేపించినది. నాటి నుండి నేటి వరకు నిరాఘాటంగా రచన కొనసాగిస్తూనే వున్నారు. ఇప్పటికి ఐదవై ఒక్క కావ్యాలు రచించారు.

...అను సంతరించు కొన్నాయి. ఈ కావ్యాలలోని నాయిక "ఆమె". "ఆమె" పాత్ర రెడ్డి గారి సవ్యసృష్టి. ఎవరీ ఆమె? ఊహాసుందరియా? కవితా కన్యకా? మానవ స్త్రీయా? లేక జీవిత ప్రభాతంలో తటస్థ పడిన ప్రియురాలా? ఏమో, ఎవరైనా కావచ్చు! గోపాల రెడ్డి గారు పారశీక సాహిత్యంలోని "సాఖీ" ని తెలుగు సాహితీ రంగానికాహ్వానించి "ఆమె" అని నామకరణం చేసి

1994 వేతనపు శెలవులు

ఫ్యాక్టరీలకు		దుకాణాలకు	
కనుమ	15.1.94	కనుమ	15.1.94
రిపబ్లిక్ డే	26.1.94	రిపబ్లిక్ డే	26.1.94
రంజాన్	14.3.94	రంజాన్	14.3.94
గుడ్ ఫ్రైడే	1.4.94	మేడే	1.5.94
మేడే	1.5.94	స్వాతంత్ర్యదినము	15.8.94
స్వాతంత్ర్య దినము	15.8.94	గాంధీ జయంతి	2.10.94
గాంధీ జయంతి	2.10.94	విజయదశమి	14.10.94
దీపావళి	3.11.94	ఎ.పి. ఫార్మేషన్ డే	1.11.94

ఛందోబద్ధమైన పద్యకవిత వల్ల వారికి అంతగా ఆదరభావం లేదు. బహుశా దానికి కారణం యతిప్రాసల శృంఖలాలు స్వేచ్ఛా భావ ప్రకటనకు అడ్డంకులు కావడమేనేమో? అందువల్ల గోపాల రెడ్డి గారు తన రచనలను గద్యంలోనే సాగిస్తున్నారు. ఆయన ఎవరినీ అనుకరించరు. తనదైన శైలిలో విమాత్నమైన పద్ధతిలో రచనలు చేస్తున్నారు. వారి రచనలలో దీర్ఘ కవితలు, ముక్తకాలు, రేఖా చిత్రాలు వున్నాయి. వారి కవితలలో రవీంద్రుని ప్రభావం ప్రస్ఫుటంగా గోచరిస్తుంది.

గోపాల రెడ్డి గారి రచనలలో "ఆమె పంచకము" అని పిలువబడే ఆమె, ఆమె గాథలు, ఆమె పేతలు, ఆమె తరుకులు, ఆమె వెలుతులు అనే అయిదు కావ్యాలు సాహితీ రంగంలో

నట్లనిపిస్తున్నది. "ఆమె" పాత్రలో సూఫీ ప్రణయతత్త్వం కనిపిస్తుంది. పారసీక సాఖీకి తెలుగు సాహిత్యంలోని

[illegible] గోపాల రెడ్డి గారి "ఆమె" విషయంలోనూ అంతే! 'ఆమె' పాత్ర ఆయన తెలుగు సాహిత్యానికొసగిన కానుకగా తలంచవచ్చు.

రచయితగా గోపాల రెడ్డి గారి దృక్పథం బహు విశాలమైనది. వారి భావాలు అభ్యుదయకరాలు. వారి కృతులలో సాంఘిక స్పృహ కనిపిస్తుంది. సాంఘిక సమస్యలు

అందులో చోటు చేసుకొన్నాయి. అనేక రంగాలలో పనిచేయున్నైన వ్యక్తులను గురించి వ్రాయుటం. జీవితంలో తారసిల్లిన అనేక సంఘటనలను పేర్కొనడం జరిగింది. మూఢ విశ్వాసాల వల్ల ఆయనకు అసహనం. మతపరమైన డాంబిక ప్రదర్శనలను ఆయన గర్హిస్తారు.

మానవతయే గోపాల రెడ్డి గారి మతంగా కనిపిస్తుంది. ఆయన కాంక్షించేది మానవ కల్యాణం. ఆయనకు మానవుడే సృష్టికి కేంద్ర బిందువుగా కనిపిస్తారు. అనేక రంగాలలో మానవుడు సాధించిన ప్రగతిని శ్లాఘిస్తారు. విశ్వకవి ప్రభావం వల్ల ఈ మానవత విశ్వ మానవతగా పరిణతి చెందింది. రెడ్డి గారి దృష్టిలో ప్రపంచంలోని మానవులంతా ఒకే కుటుంబం.

గోపాల రెడ్డి గారు సౌందర్యో పాసకులు. ఈ విషయం ఆయన రచనలలో ప్రస్ఫుటంగా కనిపిస్తుంది. అది ప్రకృతి సౌందర్యం కావచ్చు మానవ సౌందర్యం లేక శిల్ప సౌందర్యం కావచ్చు. బాహ్యం కాని ఆత్మ సౌందర్యం కావచ్చు. ఈ సౌందర్యోపాసనే క్రమేపి నిర్గుణ బ్రహ్మోపాసనగా పరిణతి చెంద గలదని నా అభిప్రాయం. సౌందర్యం దైవ లక్షణమే కదా! లోకోత్తరమైన సౌందర్య దృశ్యాన్ని తిలకించినపుడు ఆత్మ పరమాత్మ సంయోగ భావం మానవునిలో పొడసూపుట సహజమే కదా!

గోపాల రెడ్డి గారు రాజకీయాలలో రాణించారు. సాహిత్య రంగంలో సమధిక ఖ్యాతి గడించారు. తమ శేష జీవితాన్ని సాహిత్య సేవ కంకితం చేశారు. వారి అపార సాహిత్య సంసేవకు త్వరలో వారికి జ్ఞానపీఠం అవార్డు బహూకరింప బడుతుందని నా ఆకాంక్ష. వారు ధన్యజీవులు. వారికివే నా ప్రణామాలు.

పంచాంగము

పండుగలు

13 తేది గురువారం భోగి పండుగ
14 తేది శుక్రవారం సంక్రాంతి, ఉత్తరాయణ పుణ్యకాలం
15 తేది శనివారం కనుమపండుగ

జనవరి తిథులు

మార్గశిర బహుళ
తే8 శని ఏకాదశి ఉ.గ. 10.20 వ
తే9 ఆది ద్వాదశి ఉ.గ. 8.15 వ
తరువాత పూర్తిగ త్రయోదశి
తే10 సోమ చతుర్దశి రా.గ. 5.20 వ
తే11 మంగళఅమావాస్యరా.గ.4.15వ
పుష్యశుద్ధ
తే12బుధ పాడ్యమిరా.గ. 3.50 వ
తే13గురు విదియరా.గ. 3.55 వ
తే14శుక్ర తదియరా.గ. 4.30 వ

స్వయంపాకుల శ్రీనివాసులు

ఒక్క డ్యాన్స్‌కు ఐదు లక్షల ఫీజు

మలయాళ టెక్నీషియన్ చాలా తమిళ చిత్రాలలో ఐటెం పాటలతో బాగా అలరించారు. ''జెంటిల్ మేన్'' చిత్రంలో గౌతమి ఒక డాన్స్‌లో పాల్గొన్నట్లు ''బంధు'' తమిళ చిత్రంలో జయమాలిని మెగాస్టార్ తో ఒక డాన్స్‌లో నటించబోతోంది. దానికి ఆమెకు పారితోషికం 5 లక్షలు.

ప్రకారం స్టూడియోలలోనే తెలుగు గీతాల మధ్య గొప్పగా షూటింగులు జరపడానికి నిశ్చయించారు. డిసెంబర్ 11నుంచి ఎ.వి.ఎం. స్టూడియోలో ఏ.వాసు, పవిత్ర వాసన్, ఆర్.సుందరరాజన్ దర్శకత్వం వహించే మూడు చిత్రాల షూటింగులు జరుగుతున్నాయి.

ఓ తండ్రి, ఓ కొడుకు చిత్రంలో ఏవీఎస్‌తో బాబు

బ్రహ్మానందం రికార్డు బ్రద్దలు

హాస్య నటుడు బ్రహ్మానందం ఈ ఏడు విడుదలైన 87 చిత్రాల్లో నటించి ఇదివరకు నెలకొల్పిన రికార్డు బ్రద్దలు చేశారు. హీరోల్లో సుమన్ 12, హీరోయిన్లలో ఆమని 13, క్యారెక్టర్లలో కె.వి.వి.సత్యనారాయణ 4, రచయితల్లో పరుచూరి బ్రదర్స్ 10, సంగీత దర్శకుల్లో రాజ్-కోటి 15,కీరవాణి 15 చిత్రాలకు పనిచేశారు.

మళ్లీ స్టూడియోలో తమిళ చిత్రాలు

ఇదివరకు ఎక్కువగా ఔట్‌డోర్ షూటింగులతో సినిమాలు నిర్మించడం విషయం అందరికీ తెలిసిందే. ఇటీవల కొందరు నిర్మాతలు మళ్లీ యథా

విజయశాంతి దురాశ

''కర్తవ్యం'' చిత్రం ఘన విజయంతో విజయశాంతి తన రేటును ఘనంగా పెంచింది. ఆ తర్వాత విడుదలైన ఆమె నటించిన చిత్రాలు అంతగా ఆదరణకు నోచుకోక పోవడంతో తన పారితోషికాన్ని కొంత తగ్గించుకోక తప్పింది కాదు. ఇటీవల ''పోలీస్ లాకప్'' తెలుగు వెర్షన్ కన్నా తమిళ వెర్షన్ బ్రహ్మాండంగా హిట్ అవడంతో డిసెంబర్ 23న కోడి రామకృష్ణ దర్శకత్వంలో హైదరాబాదులో ప్రారంభమైన ''లేడీ బాస్'' చిత్రానికి నిర్మాతలకే తన రేటును కొంత పెంచారు. కాని ఆ చిత్రం తమిళంలో డబ్ చేయబడితే వచ్చే లాభంలో తనకు కొంత శాతం ఇవ్వాలని విజయశాంతి పట్టుబట్టిందట. నిర్మాతలు 50 శాతం వరకు ఇవ్వడానికి అంగీకరించారు. కాని ఆమె దురాశతో తనకు 75 శాతం కావాలన్నదట. దాంతో ఆ చిత్రం షూటింగ్ అర్ధాంతరంగా ఆగిపోయింది. ఉభయులూ మద్రాసుకు తిరుగుముఖం పట్టారు. ఇద్దరి మధ్య సయోధ్య కుదర్చడానికి కొందరు చిత్ర ప్రముఖులు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు.

ఎస్.ఎస్.శ్రీనివాసరెడ్డి నిర్మించే శ్రీ సాయి ఆర్ట్ క్రియేషన్స్ వారి పై చిత్రానికి విజయవంతమైన ఒక తమిళ చిత్రం మాతృక. వినోద్, ఆమని, జయచిత్ర, గిరిబాబు, బాబూమోహన్, ఎ.వి.ఎస్. చిరతల అప్పారావు, ఐరన్‌లెగ్ శాస్త్రి పాత్రధారులు.

నెల్లూరులో ''పుట్టినా మగాడిగా పుట్టకూడదు''

జనవరి 7 నుంచి నెల్లూరులో ఒకే షెడ్యూల్లో షూటింగ్ పూర్తవుతుంది.'' అన్నారు బి.వి.రమణారెడ్డి. ఈయన దర్శకత్వంలో ఎస్.మురళి శ్రీనివాస్

ఇళయరాజా ఉచిత సేవ

కర్ణాటక సంగీతం ప్రధానాంశంగా ఒక చిత్రాన్ని రూపొందించేందుకు పద్మనాభ అనే మలయాళ దర్శకునికి 12 లక్షల రుణాన్ని జాతీయ చలనచిత్ర అభివృద్ధి సంస్థ మంజూరు చేసింది. ఏగలా తక్కువ దర్శకుడే పెట్టుబడి పెట్టాలి. ఆ దర్శకుడు ఫిలిప్ ప్రఖ్యాత సంగీత దర్శకుడు ఇళయరాజాకు వివరించి, ''నా పరిస్థితి ఇలా వుంది. మా సంగీతమైతేనే ఈ చిత్రం శోభిస్తుంది. ఒక్కో చిత్రానికి మా పారితోషికమెంతో తెలుసు కాని మాకు నేనేం ఇవ్వగలను?'' అన్నారు. ఇళయరాజా మనసు కరిగింది. ''మా కథ అద్భుతంగా వుంది. పిచ్చివాళ్లకు వచించిపోయాను. మీరు నాకు ఒక్క పైసా ఇవ్వనక్కర్లేదు. మా చిత్రానికి ఉచితంగా సంగీతమిస్తాను'' అన్నారు. డైరెక్టర్ పద్మనాభ కళ్లు ఆనందంతో చెమ్మగిల్లాయి.

మండేలాకు ముద్దిస్తే అంత ఆగమెందుకు?

ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్ నాయకుడు నెల్సన్ మండేలాను హిందీ నటి షబానా ఆజ్మీ చుంబించిన ఫొటో పలు పత్రికలలో ప్రచురితమై గొప్ప సంచలనం సృష్టించింది. ముస్లిం పీఠాధిపతి బుఖారీ ఇష్టం ఆమె చర్యను ఖండించారు. బొంబాయిలోని హిందీ తారలు కూడా ఇకపైన షబానా ఆజ్మీతో నటించకూడదనే నిర్ణయానికి రాబోతున్నారు. మండేలా నిస్వార్థ సేవలను ప్రశంసిస్తూ ఆయన కూతురులాంటి షబానా ముద్దు పెట్టడంలో అభ్యంతరమేమిటని మరికొందరు సినిమా ప్రముఖుల వాదన. ''సమయం వచ్చినప్పుడు నేనే తగు సంజాయిషీ ఇవ్వగలను'' అంటోంది షబానా. దీని కింత ఆగం అవసరమా?

ఫిబ్రవరిలో ''అమ్మోరు'' చివరి షెడ్యూల్

సంక్రాంతి కల్లనందున మళ్లీ మొదట్నుంచి రీషూట్ చేయడం నిర్మాత ఎం.శ్యాంప్రసాదరెడ్డి ఉత్త మాటయనికి. ఉన్నతమైన ఆశయాలకు నిదర్శనం. ఈ చిత్రంలో

కొరవ 10 పేజీలో

మగాడిని మనిషిగా మసలుకోమని హెచ్చరించే స్త్రీ విముక్తి చిత్రం ఊర్మిళ

చిత్రసమీక్ష

గ్రిద్దలూరు గోపాలరావు

స్త్రీ మాతృమూర్తిగా మమతను పెంచుతుంది. సోదరిగా ఆత్మీయతను అందిస్తుంది. భార్యగా ప్రేమానురాగాలు చవి చూపిస్తుంది. అలాంటి ప్రేమమూర్తిని, కరుణామయిని, అనంత సృష్టికి మూలం కారణమైన స్త్రీని, పురుషుడు తన మతిమ క్రింద తొక్కి పట్టి, తన జీవితానికి మెరుగైన వస్తువుగా మలుచుకుంటున్నారు. అజ్ఞానం వెక్కిరింపులు వేస్తున్న రాతియుగం నుంచి, విజ్ఞానం అంతరిక్షంలో విహారం చేస్తున్న ఈనాటికీ కూడా స్త్రీ దీనస్థితి అలాగే వుంది. స్త్రీ అబలగా అణగిపోతూవుంది! మగాడికి ఆట వస్తువుగా మిగిలిపోతూవుంది. ఎదురు తిరిగే ధైర్యం లేక అత్యాచారాలకు బలై పోతూవుంది.

ఒక నరరూప రాక్షసుడు తన ఇంటి పనిమనిషిని మానభంగం చేస్తాడు. అతనెవరో కాదు తన భర్త తమ్ముడే. ఆ కిరాతక చర్యను ఊర్మిళ చూసింది. చలించింది. ఆ చర్య మొత్తం ఆడజాతికి జరిగిన లోకాపకారంగా భావించింది. స్పందించింది.

అత్యాచారానికి గురైంది ఒక పనిమనిషి. అయినా ఆమె కూడా ఆడదేగదా! ఒక స్త్రీగా ఆమెకూ మానరక్షణ, పవిత్రత, శాంతిజీవనం అవసరం కదా! ఇలాంటి ఆలోచనా పరంపర ఊర్మిళను ఆవరించింది. తన ఇంట్లో, తన కళ్ల ముందు ఒక స్త్రీ మానభంగానికి గురికావటం ఊర్మిళ సహించలేకపోయింది.

ఊర్మిళ మామూలు స్త్రీ కాదు. పురాణ యుగంలోని రాముని కాలపు ఊర్మిళ కాదు ఆమె. ఆనాటి ఊర్మిళ తన భర్త లక్ష్మణుడి ఆదేశం మేరకు పదునాలుగేండ్లు తన సరసరాలను విస్మరించి నిద్రపోయింది; కలియుగపు ఈ ఊర్మిళ తాను మేల్కొని, లోకం పోకడను గుర్తించి సమాజాన్ని మేల్కొల్పింది. ఊర్మిళ తన భర్తను గౌరవిస్తుంది. తన కుటుంబ శ్రేయస్సు అభిలషిస్తుంది కాని, తన భర్తగాని, తన కుటుంబ సభ్యులుగాని సమాజంలో ఏ వ్యక్తిపైనైనా అన్యాయానికి ఒడిగడితే సహించకూడదని నిర్ణయించుకుంది. శక్తి స్వరూపిణిగా మారింది. అన్యాయంపై పోరాటానికి సిద్ధమైంది. తన భర్త, తన అత్త మామలు వద్దన్నా వినకుండా తన బావ మీద పోలీసు రిపోర్టు చేసింది. కోర్టులో సాక్ష్యం చెప్పేందుకు సిద్ధమైంది. ఆ కారణంగా ఊర్మిళ అత్తవారిల్లు వదలి పెట్టవలసి వచ్చింది. పుట్టింటి వారిచే మెడ బట్టి గెంటించుకోవలసి వచ్చింది. పిడుగులు పడినా తన ఆశయాన్ని, తన ఆదర్శాన్ని, నిర్భయంగా ముందుకు కదిలించి ప్రతిఫలం సాధించింది. ఊర్మిళ సాగించిన పోరాటం, ఒక పనిమనిషికి న్యాయం కోసమే కాదు, స్త్రీ జాతి మొత్తం విముక్తి కోసం.

దర్శక, నిర్మాతగా తమ్మారెడ్డి భరద్వాజ రూపొందించిన ''ఊర్మిళ'' చిత్రంలోనిది ఈ ఊర్మిళ పాత్ర. లోకపు క్రూర పోకడలపై, పురుషాధిక్యతపై దర్శకుడు సంధించి వదలిన విప్లవ బాణం ఊర్మిళ పాత్ర. కొన్ని వందల వేల సంవత్సరాల బానిసత్వపు చరిత్రను, కాలం తన గర్భంలో దాచుకుని చెరు గుర్తులను మాత్రమే బయటపెట్టిన స్త్రీ బాధా చరిత్రకు ఒక అభినవ రూపకల్పన

కొరవ 10 పేజీలో

విమాన మెక్కడానికి తారలకు వణుకు

ఇటీవల ప్రముఖ తారలు ప్రయాణిస్తున్న విమానం వెంకటగిరి సమీపాన అలవంతంగా నేలకొరిగినప్పట్నుంచి తారలు, సాంకేతిక నిపుణులు హైదరాబాదుకు విమానయానం చేయడానికి ఢిల్లిపోతున్నారు. చాలామంది రైలు ప్రయాణం కోరడం మూలంగా వార్తలు తగ్గినా, అలస్యంగా వాళ్లు చేరుకోవటం వల్ల సకాలంలో షూటింగులు జరగనందుకు నిర్మాతలు ఎంతో బాధపడుతున్నారు.

తల్లి ప్రేమ

గౌతమి తల్లి ప్రాక్టీసు మానేసిన డాక్టరు. చాలా విచిత్రమైన మహిళ. ఆమె గురించి తమాషాగా ఎన్నో విషయాలు చెప్పుకుంటారు. ఒకసారి ఆమె స్టూడియోలో కూతుర్ని వదలి, కారులో తిరిగొస్తుండగా ఒకచోట హఠాత్తుగా కారును ఆపమని ఆదేశించి, డ్రైవరుకు ఏమి పాలుపోలేదు. అలాగే ఆపాడు. పక్కన గోడమీద్ని పోస్టర్‌ను ఒక కుర్రాడు చింపుతున్నాడు. ఆ పోస్టరులో గౌతమి బొమ్మ వుంది. ''రాస్కెల్! నీ తొక్క చీల్చి డోలు కట్టిస్తాను జాగ్రత్త. ఎందుకురా పోస్టర్లు చింపావ్?'' అని అరుస్తూ ఆమె కారు నుంచి దిగబోగా ఆ కుర్రాడు తుర్రుమన్నాడు. చినిగిపోయిన ఆ పోస్టర్‌ను యథాప్రకారం అతికించడానికి విలువైన ఆమె విలవిలాడుతూ కారులో వెళ్లి కూర్చుంది పాపం!

మణిరత్నం దర్శకత్వంలో చిరంజీవి, శ్రీదేవి

1994లో అపురూప సమ్మేళనం మణిరత్నం దర్శకత్వంలో చిరంజీవి, శ్రీదేవి నటించే హైబడ్జెట్ మూవీస్ చిత్రం. మణిరత్నం దర్శకత్వంలో మమ్ముట్టి నటించే ''ఆనందం'' తమిళ చిత్రం కూడా 1994లో తయారవుతుంది.

చిత్రసమీక్ష (9 పేజీ తరువాయి)

ఈ చిత్రం [illegible] సినిమా [illegible] ప్రదర్శిస్తుంది ఈ చిత్రం [illegible] ఆకర్షణీయంగా [illegible].

"[illegible]" అని [illegible] "[illegible]" చిత్రం [illegible] [illegible] ప్రతిభావంతంగా నటించారు [illegible].

[illegible] పాత్ర [illegible] చైతన్యవంతమైంది. [illegible] [illegible] బ్రహ్మానందం, రాజామోహన్ హాస్యం పండించారు. [illegible] మాటలు, [illegible]

పాటలు బాగున్నాయి. విద్యాసాగర్ సంగీతం [illegible] కొత్త [illegible] రచయితలు.

సినిమా (9 పేజీ తరువాయి)

[illegible] పాటలు ఎంతో గొప్పగా [illegible] 'అమ్మోరు'గా రమ్యకృష్ణ నటిస్తున్న ఈ చిత్రంలో సురేష్, సౌందర్య నాయికా నాయకులు. సంగీతం: చక్రవర్తి, మాటలు: [illegible], ఛాయ: [illegible], దర్శకత్వం: కోడి రామకృష్ణ. [illegible] ప్రధాన చిత్రం షూటింగ్ పూర్తవుతుంది.

టి.సుబ్బరామిరెడ్డి "స్వామి వివేకానంద"

జాతీయ స్థాయిలో 'భగవద్గీత' చిత్రంతో తెలుగు వారికి కీర్తి తెచ్చిన కళాబంధు టి.సుబ్బరామిరెడ్డి 'స్వామి వివేకానంద' చిత్రం భారతజాతికి అంతర్జాతీయ ఖ్యాతి తేగలదు. ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కోట్ల విజయభాస్కరరెడ్డి ప్రభృతుల శుభాకాంక్షలతో జి.వి.అయ్యర్ దర్శకత్వం వహించే పై ఆసక్తితో చిత్రాన్ని హైదరాబాదులో ప్రారంభోత్సవం జరిగింది. "మానవాళికి [illegible] మహర్షియైన [illegible] అందించిన సందేశం హైందవ సంస్కృతి [illegible] ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నాను" అన్నారు సుబ్బరామిరెడ్డి.

ఎందుకు ప్రెస్‌మీట్లు, స్టేట్‌మెంట్లు

[illegible] లక్ష్మీపార్వతి [illegible] కలిసి నటించే "[illegible] అల్లుడు" [illegible] చెప్తుండడం [illegible] చెప్పారు. [illegible] 1993లో ఇది తొలి [illegible]. "[illegible]" తన [illegible] చిత్రమని [illegible] పత్రికల వారికి చెప్పారు. కాని ఆ చిత్రంతోపాటు, విడుదలైన "బంగారు బుల్లోడు" బాగా ఆడింది. 50 ఏళ్ల సుదీర్ఘ నటనా జీవితం కల్గిన ఎ.ఎన్.ఆర్. నటించిన మూడు చిత్రాలూ పరాజయం పొందాయి. నేను కథ విషయంలో ఎంతో జాగ్రత్త వహిస్తాను అని ప్రతి [illegible] ప్రెస్ మీట్స్ పెట్టి కబుర్లు చెప్పే మోహనబాబు చిత్రాలలో "మేజర్ చంద్రకాంత్" హిట్ కాగా "[illegible] మొగుడు, [illegible] మొగుడు, కుంతీపుత్రుడు" చిత్రాలను ప్రేక్షకులు తిరస్కరించారు. ఎన్.టి.ఆర్. తన ప్రతిష్ఠాత్మక చిత్రమని పాత్రికేయులకు చెప్పిన "శ్రీనాథ కవిసార్వభౌమ" నిరాశను మిగిల్చినా, మరో చిత్రం "మేజర్ చంద్రకాంత్" హిట్ అయింది. ఈ చిత్రం శతదినోత్సవ సందర్భంలోనే ఆయన లక్ష్మీపార్వతిని ద్వితీయ వివాహం చేసుకోబోతున్నట్లు ప్రకటించిన విషయం అందరికీ తెలుసు. ఎంతో ఆర్భాటంగా ప్రెస్‌మీట్లు పెట్టటం మానివేసి. ఎలా నాలుగువందల చిత్రాలు [illegible] ప్రగల్భాలు పలికిన చాలామంది కొత్త నిర్మాతలు అడ్రసు లేకుండా పోయారు. ఇలా ఎందరెందరో [illegible] ప్రేక్షకులను [illegible], [illegible] [illegible] మనెంతకాలం రాస్తారో!

50 ఏళ్ళ క్రితం

3 పేజీ తరువాయి

ఎరగదన్నారు చూడారా" అని ఒక పార్టీ లీడరు [illegible] గారి [illegible] చేతులు గలిపి [illegible] [illegible], అదే [illegible] యీ సంవత్సరం "మనమెందుకురా యీ [illegible] వివాదం ఆ రాజా గారితో స్నేహం కలిపైనా ఆ కాలేజీని కొంచెం లైటుకు లాగండి" [illegible] గారి మెట్లు ఎక్కే ఒప్పటికీ. "చూడారా ఆత్మగౌరవానికి భంగకరంగా రాజాగారితో కలిసి పోతున్నారు మీరా చూడండి! మీరా చూడండి!" అని అఘాయిత్యం చేస్తున్నారు. ఇంతా యీ పార్టీ కథ చూడలేకే ఇప్పుడుంటి [illegible] తేదీకు [illegible] గట్టి ఉదరదరిమితే ఆ గూట్లో జాము దూరవచ్చునని పదవి వ్యామోహం కంటే నాకేమీ యిందులో సత్యం గోచరించలేదు. కాబట్టి పబ్లిక్ యీ [illegible] స్వార్థపరులతో గూడా మనం పరుగెత్తకుండా ప్రతివారు తమతమ కంటితో చూచి, చెవితో విని, వ్యవహరించమని నా సలహా-

పాత విద్యార్థి సంఘ సమావేశం

మన విలేకరి 2 తేదిన [illegible] తంతును గూర్చి పంచాంగ క్రమంలో చెప్తున్నారు అదేమిటో ఓపిగ్గా వినండి-

పాత విద్యార్థి సంఘ వార్షిక సమావేశం 2 తేది ఉ. ప్రారంభమైంది. డిస్ట్రిక్టు మున్సిఫ్ "ఎన్నికలు జరపవలదు - సంఘ చట్టాన్ని మార్చలేరు" అని చెప్పిన [illegible] విద్యార్థి సంఘ కార్యదర్శులు సభ లేవనెత్తారు. [illegible] విషయాలు గాక యితర అంశాలు చర్చించేను సభ జరుపవలెనని [illegible] వచ్చిన సభ్యులు కోరగా కార్యదర్శులు [illegible] [illegible] ముట్టడించారు.

తర్వాత అక్కడ చేరిన 300 మంది పాత విద్యార్థులు [illegible] [illegible] రామిరెడ్డి గారి అధ్యక్షత క్రింద సమావేశమై కళాశాలను వెంటనే [illegible] చేయుటకు కార్యసంఘం తీవ్రకృషి చేయాలని [illegible] బి.ఏ. క్లాసు ప్రారంభం కావాలనే మొదలయిన కొన్ని తీర్మానాలు చేశారు.

సభ జరుపము అని ముట్టడించిన ఆ కార్యదర్శులే ఆ సాయంత్రం మళ్లీ బహిరంగసభ జరిపినారు. ఆ సభలో 40 మంది మాత్రమే పాల్గొన్నారు.

- మన విలేకరి

మద్రాసు ప్రభావం

(4 పేజీ కొంజ)

[illegible]

(కొనసా పై వారం)

'అన్నగారికి అధికార మొచ్చినట్లే వుంది'!

(మొదటి పేజీ తరువాయి)

మైకుల ఏర్పాట్లు విస్తృతంగా వుంటే మహిళా వివాహముంతా చెప్పలు గింగురుమనేటట్లు ఏర్పాట్లు చేయడంతో పాటు అయ్యప్పగుడి నుంచి మద్రాసు బస్టాండు వరకు బయటోపోట్లో మారం రోడ్డు పొడవునా [illegible] స్పీకర్లు మైకులు బిగిస్తున్నారు. స్టేజి వరకు దారికి పోయిన వారు కూడా రోడ్ల నిలబడి వినడానికి ఏర్పాట్లు. మద్రాసుకు చెందిన మురుగన్ సౌండ్ అండ్ లైటింగ్ కంపెనీ ఈ ఏర్పాట్లకు కాంట్రాక్టు తీసుకున్నది.

సభ ప్రారంభంలో టెట్లు ఆకాశ చుక్కల అంటుబడానికి లక్షకు పైగా ఖర్చుపెడుతోంది. రాజమండ్రి నుంచి ఇందుకోసం స్పెషల్‌గా మందుగుండు సామాను చేసే వారిని పిలిపించారు.

రోడ్ల స్వాగతద్వారాలది మరీ అట్టహాసం. ఇప్పటి వరకు ఏ రాజకీయ పార్టీ కూడా అంత దడదడలు చేయని రీతిలో రైల్వే స్టేషన్ నుంచి ఎసి స్టేడియం వరకు 150 కి పైగా స్వాగత ద్వారాలు నిర్మిస్తున్నారు. కటౌట్ల కైతే లెక్కే లేదు. గాంధీబొమ్మ దగ్గర వైటి నాయుడు నిర్మించే కటౌటు 60 వేలు ఖర్చుపెడుతున్నదట. సోమశిల ప్రాజెక్టు ఎన్టీఆర్ ప్రసాదిత వరం అన్న అర్థం స్ఫురించేలా వుంటుందట అది. మద్రాసు బస్టాండు దగ్గర రమేష్ రెడ్డి గారి 105 అడుగుల కటౌట్ వస్తుంది. స్టేడియం బయట లక్ష్మీసమేత రాముడి బొమ్మ - అర్ధాంగితో కలిసి అన్నగారు సింహపురి ప్రజలకు దర్శన భాగ్యం కల్పిస్తారు. స్టేడియం లోపల 40 అడుగుల వెడల్పు, 20 అడుగుల ఎత్తులో లార్జ్ సైజ్ కటౌట్‌లో ఎన్టీఆర్ గారు కృష్ణపరమాత్ముడి పోజులో కన్పిస్తారు - ఈ కటౌట్లు, అర్చీల కోసం రోడ్డు మొత్తం [illegible]స్తున్నారు.

వరుసగా తరలి వచ్చే వాహనాలకు పార్కింగ్ స్థలాలు నిర్ణయించారు. వెంకటగిరి, గూడూరు, రాపూరు, ఆత్మకూరు నియోజక వర్గంలో కొంత భాగం నుండి తరలివచ్చే వాహనాలను డి.కె. డబ్ల్యు కాలేజీ సమీపంలోని బారాషహీద్ దర్గా వద్ద; కోవూరు, అల్లూరు నుండి వచ్చేవి పాత పెద్దాసుపత్రి వద్ద; సర్వేపల్లి, కోవూరుల నుండి వచ్చేవి ఏ.ఆర్.సి. చర్చి గ్రౌండ్‌లోనూ; ఇతర ప్రాంతాల నుండి వచ్చేవాటికి బర్మాషెల్ గుంట పార్కింగ్ స్థలాలుగా నిర్ణయించారు. సదస్సుకు తరలి వచ్చేవారికి స్టేడియం చుట్టుపక్కల హోటల్ల వారు భోజనపు స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నారు. వీటిలో సబ్సిడీ ధరలకు పులిహోర, పెరుగన్నం పొట్లాలు విక్రయిస్తారు.

రమేష్‌రెడ్డి తన్మయం

పొరెలో ఆ రోజు మెర్సాస్సాం జరగబోయే ఊరేగింపుకు అన్ని ఏర్పాట్లూ పూర్తయ్యాయి. దాన్ని అడంబరంగా జరిపించ బోతున్నారు. తెనాలి బ్యాండు, కీలు గుర్రాలు, పండరి భజన బృందాలు, పులి వేషాలు, తప్పెట్లు వగైరా వగైరా హంగులన్నీ ప్రదర్శన మధ్యలో వుండి హంగామా చేస్తాయి. స్పెషల్ అట్రాక్షన్‌గా ఐదుగురు వ్యక్తులు ఛత్రపతి శివాజీ, వీరపాండ్య కట్టబ్రహ్మన వంటి వేషాలు వేసుకొని గుర్రాల మీద దొరంతా తిరుగుతారు. ఎన్టీఆర్ సతిసమేతంగా టాప్ లేని జీపులో ప్రదర్శన ముందు వుంటారు.

ఊరేగింపు ఎసి స్టేడియం వరకు సాగుతుంది. అక్కడ 60 వేల మంది కూర్చోవడానికి వీలుగా విడివిడి భాగాలతో 60 బ్యారికేడ్లు నిర్మిస్తున్నారు. తక్కిన జనం రైలు కట్ట మీద, ట్రంకురోడ్డు పైన నిలబడాలి. వాహనాలు వెటిసి సాధ్యమైనంత వరకు - స్టేడియం వరకు అనుమతించరు.

భద్రతా ఏర్పాట్లకు అటు పోలీసులు, ఇటు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో వుంటారు. ట్రాఫిక్ నియంత్రణకు, స్టేడియంలో అదుపుకు నెల్లూరు, చిత్తూరు, ప్రకాశం జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో కానిస్టేబుళ్లు, [illegible] ఎసిపి

శ్రీ రమణమూర్తి భద్రతా ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షిస్తారు. అడిషనల్ ఎసిపి స్టేజి దగ్గరుంటారు. డిఎస్పిలు స్టేడియం ఆవరణలో తిరుగుతుంటారు.

ఇతర ప్రాంతాల నుంచి ముందు రోజు రాత్రి నెల్లూరుకు వచ్చే మహిళల కోసం టౌనులోని సత్రాలు, స్కూళ్లలో వసతి కల్పిస్తున్నారు. డాక్టర్ నాగభూషణమ్మ ఈ ఏర్పాట్లు చూస్తున్నది. మహిళా సదస్సులో మహిళల ప్రమేయం ఏదైనా వుంది అంటే, అది ఇదే!

నా చేతి మీదుగా జరగడం నా అదృష్టం

సదస్సు నిర్వహణ తన చేతి మీదుగా జరుగుతున్నందుకు, జిల్లా తెలుగుదేశం కమిటి అధ్యక్షుడు శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన రెడ్డి సంతోషం పట్టపగలివి రాకుండా వుంది. ఇది తన అదృష్టమన్నారాయన. సదస్సు సభతో, సభవిస్మృతి అన్నట్లుగా జరుగుతుంది; అందువల్లే రాష్ట్రంలో అప్పటి వరకు ఏ సభకూ జరగని రీతిలో ఏర్పాట్లు చేస్తున్నాం. హాజరయ్యే మహిళలకు భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టంగా జరుగుతున్నాయి అని చెప్పారు చంద్రమోహన రెడ్డి.

ఈ సదస్సును, రేపటి ఎన్నికల తర్వాత అధికారంలోకి రాబోయే తమ పార్టీ మహిళలకు చేయబోతున్న మేళ్లు ఏమిటో చెప్పేందుకు వేదికగా వాడు కొంటున్నామని అందుకే దీనికి "తెలుగు మహిళా విధి విధాన నిర్ణాయక సదస్సు" అని నామ కరణం చేశారని చెప్తూ, సారా ఉద్యమం ద్వారా నెల్లూరు మహిళలు ప్రపంచ చరిత్రలో స్థానం సంపాదించుకొన్నట్లే తమ సదస్సు ద్వారా తెలుగుదేశానికి అధికారం కట్టబెట్టే రాజకీయ పరిణామానికి నాంది పల్కుతారని అన్నారు చంద్రమోహన రెడ్డి.

ఎంత ఆశ!

రమేష్ రెడ్డి తన్మయం

తెలుగు మహిళా సదస్సులో అందరి తీరు ఒకలైతే, రమేష్ రెడ్డి ఆనందం ఒక్కటే ఒక ఎత్తుగా వుంది. మునిసిపల్ ఛైర్మన్ పదవి పూడిన తర్వాత రాజకీయ తెర పై నుంచే అదృశ్యమై పోయిన రమేష్ రెడ్డి మహిళా సదస్సు పుణ్యమా అని ఫుల్ మేకపతో రంగంలోకి వచ్చేశారు. అతడి సంతోషానికి పట్టపగ్గాలు లేవు. అన్నా వదినలను కలిసి సేవించే శుభతరుణాలు మళ్లీ మళ్లీ రావు కదా!

నాకైతే అన్న గారు మళ్లీ ఎన్నికల్లో గెల్చి అధికారంలోకి వచ్చ

కొరవ 7 పేజీలో

ప్రసన్నరెడ్డి తాపత్రయం

జిల్లాలో ఒకే ఒక తెలుగుదేశం శాసన సభ్యుడు శ్రీ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి అన్న దృష్టిలో పడడానికి చాలా తాపత్రయ పడుతున్నారు. అందరి కంటే ముందుగా నెల్లూరులో గోడలు రిజర్వు చేసుకున్నది ప్రసన్నే! కాని అర్చీలు, కటౌట్ల దడదడల ముందు గోడల మీది వ్రాతలు వెలవెల బోయాయి. స్టేజి ఎక్కి మాట్లాడే ఛాన్సు లేదని ఖండితంగా చెప్పేశారు. అన్న కళ్లలో పడడానికి ఏది దారి అని వెతుకు తున్నాడాయన. కోవూరు నుంచి భారీ సంఖ్యలో జనాన్ని తరలించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు.

అన్న కళ్లలో పడడానికి కాళ్లు పైన, తల క్రింద పెట్టి తపస్సు చేస్తున్న మరొక తెలుగు యువ కిశోరుడు వైటి నాయుడు. ఆత్మకూరు బస్టాండు దగ్గర రేడియం రంగుల్లో స్వాగత తోరణం, గాంధీ బొమ్మ దగ్గర 60 వేల కటౌటు ఈ ఆరాటంలో భాగమే. తపస్సు ఫలించి ఈ సారైనా ఆత్మకూరు టికెట్ దొరుకుతుందో, ఇప్పుడూ ఆఖరి నిముషంలో కర్ణుడి రథంలా అదృష్టం క్రుంగుతుందో వెండి తెరపై వేచి చూద్దాం!

పెద్దాయన కనుమరుగు

ఈ సదస్సు నిర్వహణలో కొట్టొచ్చినట్లు కన్పించే విషయం - పెద్దాయనగా పిలువబడే ఎసిసి కనుమరుగు కావడం. ఆయన పాత్ర, ప్రమేయం ఎక్కడా పెద్దగా కన్పించడం లేదు. నిజానికి జిల్లా తెలుగు దేశంలో అందరి కంటే సీనియర్ నాయకుడాయన. తనకుంటూ స్వంత ఫాలోయింగ్, ఓట్ల బలం వున్నది కూడా ఆయనొక్కడికే. ముసలి తనమని ప్రక్కన పెట్టారో లేక వుమకుంటే పర్సు తరిగి పోతుందని తానే ప్రక్కకు తప్పుకున్నారో తెలియదు మరి! టికెట్ రాదన్న విరాళ కూడా కారణమా? ఏమో!

ఒక నాటి పార్టీ అధ్యక్షుడు యల్లసిరి పరిస్థితీ అంతే. చవకలు కొట్టే కూలీలను అజమాయిషీ చేస్తూ వున్నానన్పిస్తున్నారు.

పెల్లుబుకుతున్న అభిమానం

తేగా నారసింహా రెడ్డికి కొత్త యవ్వనం వచ్చినట్లుంది - ఏర్పాట్లలో ఆయన పెడుతున్న పరుగులు చూస్తే! బైపాస్ సర్జరీ బలహీనత కూడా మర్చిపోయాడు. నెల్లూరులో మరే రాజకీయ పార్టీ కూడా మరెప్పుడూ వూహించ లేని రీతిలో జిల్లా నాయకులు, కార్యకర్తలు కలసి కట్టుగా వుండి సమష్టి కృషితో సదస్సును దిగ్విజయం చేయబోతున్నామన్నాడు తేగా నారసింహా రెడ్డి. జిల్లాలో ఎక్కడకు వెళ్లినా అన్నగారి పట్ల అభిమానం పెల్లుబుకు తున్నదని, జనాన్ని ఆ అభిమానమే స్టేజి వరకు నడిపిస్తుందని ధీమాగా చెప్పాడు. లక్షమందికి పైగా వస్తారంటా డాయన.

ఆ జనాన్ని చూసి ఇప్పటి నుంచే ఎన్నికల పగటి కలల్లో తేలి పోతున్నట్లు నారసింహా రెడ్డి గారు.

Edited, Printed and Published by N. Dolendra Prasad at Zamin[illegible] Press, OFFSET Printing at [illegible]